ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 1, జూన్ 2026 16 పేజీలు


ప్రైవేట్ ఆస్పత్రులపై వైద్య ఆరోగ్యశాఖ

# నిఘా నిల్?

- క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ గాలికి..?
- దశ మార్చమని వస్తే "దిశ" మార్చారు
- కొండ నాలుక గాయమై వస్తే ఉన్న నాలుకకు వైద్యం
- ఐసియు పేరుతో నిత్య దోపిడి
- మామూళ్ల మత్తులో వైద్య ఆరోగ్యశాఖ..?

2లో



ఖమ్మం నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిఘా కొరవడిందని, కేవలం నామమాత్ర తనిఖీలు నిర్వహిస్తూ మామూళ్ల మత్తులో తేలుతున్నారని ఖమ్మం జిల్లా ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలోనే ప్రముఖ వైద్య కేంద్రంగా పేరుగాంచిన ఖమ్మం నగరం.. నేడు కొందరు అర్హత లేని వైద్యులు, నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆసుపత్రుల పుణ్యమా అని "మృత్యు నిలయం"గా మారుతోంది. జిల్లా సరిహద్దుల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాల నుంచి సైతం నమ్మకంతో వచ్చే పేద, మధ్యతరగతి రోగుల ప్రాణాలను ప్రైవేట్ ఆసుపత్రులు నిలువునా దోచేస్తున్నాయి. మున్సిపల్, అగ్నిమాపక, జిల్లా వైద్య ఆరోగ్య శాఖల అనుమతులు నామమాత్రంగా మారిపోవడంతో.. గల్లీ గల్లీలో అంబులెన్స్ కూడా వెళ్లలేని ఇరుకు సందుల్లో సైతం ఆసుపత్రులు వెలుస్తూ నిత్యం వ్యాపారం సాగిస్తున్నాయి.

**ఖమ్మం వైద్య విభాగం, ప్రభాత వార్త**

ఖమ్మంలో ఎన్ఎస్పీ కాల్వ భూముల

# కబ్జా

2లో



అధికారం అవినీతికి

# దాసోహం



## బదిలీ అధికారి బాగోతం ఒక్కొక్కటి వెలుగులోకి

- గతంలో ఏ తహసిల్దార్ చేయని అక్రమాలకు తెర..
- కోట్ల లావాదేవీల ఆరోపణలు
- "అధికార కుర్చీ ప్రజాసేవ కోసం.. దళారుల దందాలకు కాదు.
- " అవినీతి "కోట"ను బద్దలు కొట్టేది ఎవరు
- ఖమ్మం ఫైవ్ స్టార్ హోటల్స్‌లో రూ లక్షల్లో లావాదేవీలు??

**ఇల్లందు, మే 31, ప్రభాతవార్త:** అతను మండలానికి బాస్.. అతని పచ్చని సంతకం ఎన్నో సమస్యలకు పరిష్కారమవుతుంది. మండల రెవెన్యూ అధికారి హోదాతో పాటు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా అతనికి ప్రత్యేక గౌరవం ఉంటుంది. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అర్హులకు న్యాయం చేయాల్సిన బాధ్యత అతని భుజాలపై ఉంటుంది. కానీ అదే అధికారం కొందరి చేతుల్లో అవినీతికి ఆయుధంగా మారితే పరిస్థితి ఎలా ఉంటుందో ఇల్లందులో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

2లో













## ఏన్కూరులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాతా మధుసూదన్ జన్మదిన వేడుకలు

ఏన్కూరు, మే 31, ప్రభాతవార్త



:ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు..శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ఏన్కూర వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు బీఆర్ఎస్ పార్టీ దిమ్మ దగ్గర స్థా నిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిలుగా వైరా నియోజకవర్గ బీఆ ర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు..బాదావత్తు బాలాజీ హాజరై కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తినిపించారు.ఈ సందర్భంగా గిరిబాబు..బాదావత్తు బాలాజీ తాతా మధుసూదన్ కు ఫోన్ లో శుభాకాంక్షలు తె లిపారు.అనంతరం..గిరిబాబు..బాలాజీ మాట్లాడుతూ..తాతా మధుసూదన్ నిండు నూరేళ్ళ..ఆయురారోగ్యాల తో..సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని వారు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భుక్యా వినోద్ కుమార్, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, పొన్నం హరికృష్ణ,భుక్యా ధర్మా నా యక్,భుక్యా శివ నాయక్,భుక్యా బాలాజీ నాయక్, షేక్ బాజీ, షేక్ చాంద్ పాషా, కడియాల సుధాకర్,గుగులోత్ మజీలాల్, గుగులోత్ శంకర్, రాచబంటి వీరభద్రం ,వెంకటేష్, ఉద్యమకారులు గిద్దిగిరి సత్యనారాయణ,కొంటూ సాంబయ్య,ఇంజం దేవదాసు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామ దీపికల సమస్యలపై ఎమ్మెల్యే స్పందించకపోతే కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**సీపీయం వైరా నియోజకవర్గ నాయకులు భూక్యా వీరభద్రం.**

ఏన్కూరు, మే 31, ప్రభాతవార్త :



గ్రామ దీపికల సమస్యలపై వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పట్టించుకోకపోవడం.. దురదృష్టకరమని..ఇప్పటికైనా స్పందించకపోతే ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తామని సీపీయం వైరా నియోజ కవర్గ నాయకులు భూక్యా వీరభద్రం హెచ్చరించారు.మండల కేంద్రమైన ఏనుకూరులో బీసీ బాయ్స్ హాస్టల్ ఎదురు గా టెంట్ వేసుకొని గత 10 రోజులుగా గ్రామ దీపికలు నిరాహార దీక్ష చేస్తున్న దీక్షా శిబిరాన్ని బీఆర్ఎస్ పార్టీ వైరా ని యోజకవర్గ నాయకులు బాదావత్తు బాలాజీ నాయక్..సీపీయం వైరా నియోజకవర్గ నాయకులు భుక్యా వీరభద్రం సందర్శించి.. సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా భుక్యా వీరభద్రం మాట్లాడుతూ..అతి తక్కువ వేతనంతో ప నిచేస్తున్న గ్రా మదీపికలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్య వైఖరిని అవలంభిస్తుందని ఆయన అన్నారు.వేతనాలు పెం చకపోవడం తో శ్రమ దోపిడి గురి చేస్తున్నారని..వారి యొక్క శ్రమను దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చే శారు.వేలాది మంది గ్రామ దీపికలు గత 10 రోజులుగా వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతి యు తంగా నిరవధి క నిరాహార దీక్ష చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు కూడా స్పష్టమైన హామీ ఇవ్వక పోవడం శోచనీ యమని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని.. హెల్త్ పాలసీ అమలుపరచా లని..సీనియారిటీ ప్రాతిపదికన గ్రామదీపికలను సీసీలుగా గుర్తించాలని ఆయన అన్నారు.హెచ్ఆర్ పాలసీని కూ డా అమలు చేయాలని..గౌరవ వేతనం కాకుండా వారికి రూ.26వేలు మంజూరు చేయాలని..గ్రామ దీ పికలను ప్ర భుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరా శాసనసభ్యులు కూ డా గ్రామ దీపికల సమస్యను పట్టించుకోకపోవడం దురదృష్టమని..ఎమ్మెల్యే ఇప్పటికైనా స్పందించకపోతే ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.గ్రామదీపికల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు మా మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,సీపీయం నాయకు లు,గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:



వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.కామేపల్లి మండలం ముచ్చర్ల లో నూతనంగా ఏర్పాటు చేసిన శతకోటి భద్రమ్మ,భద్రయ్య ఫిల్లింగ్ స్టేషన్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య, ముచ్చర్ల స ర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తో కలిసి ఆదివారం ప్రారంభించారు.ద్విచక్ర వాహనదారులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా పెట్రోల్ కొట్టారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మా ట్లాడుతూ వాహనదారుల ప్రయోజనార్థం బంకు ఏర్పాటు చేయటం గొప్ప విషయం అన్నారు.నిర్వాహకులు శతకోటి వీరచంద్రరావు, వివిధ పార్టీల నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పత్తే మహమ్మద్, మాజీ సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబర రావు,కీసర విష్ణువర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మ న్ ధనియాకుల హనుమంతరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్,స్థానికులు మోతుకూరి సీతయ్య,కోల వెంకటేశ్వర్లు, నున్న ప్రభాకర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఊట్కూరు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు అధ్యక్షులుగా సిలివేరు కోటేశ్వరరావు ఎన్నిక

కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామం లో గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేశారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బా ధ్యులు సమావేశమై ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నిక చేశారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా సిలివేరు కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ హాఫిజ్,వైస్ ప్రెసిడెంట్ గా గొట్టం మురళీ కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా ముక్తి వేణు,కార్యదర్శిగా నూకల శ్రీను,ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొండపర్తి రవి ఎన్నికయ్యారు.అదే విధంగా కార్యవర్గ సభ్యులుగా తుములూరి ముత్తయ్య, ఏ పూరి రామలింగయ్య,గుంపెనపల్లి రామ కృష్ణ,తిరుపతి రాఘవులు,వర్ల రాములు, గుడిమెట్ల రాజు,ముక్తి రామారావు,చింతల రాములు,మలికంట అంజయ్య,కారం హనుమంతరావులు ఎన్నిక కావడం జరిగింది.గౌరవ సలహాదారులుగా సామినేని భాస్కరరావు,సామినేని అప్పారావు, కర్నాటి రాజేంద్రప్రసాద్,మానుకొండ సంజీవ్, షేక్ ఖాదర్ మియా,గుడిమెట్ల శీను, మల్లికంటి లక్ష్ మయ్య,తుములూరి వెంక టేశ్వర్లు,గుడిమెట్ల వెంకటేశ్వర్లు, నిమ్మన గొట్టు వీరన్న,సామినేని రవి, ఏపూరి వెంకటేశ్వర్లు లను ఎన్నుకోవడం జరిగింది.నూ తనంగా ఎన్నికైన గ్రామ కాంగ్రెస్ కమిటీనిజిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, జిల్లా కార్యదర్శి షేక్ పత్తే మహమ్మద్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు,అరేమ్ రవితదితరులు శాలువా కప్పి అభినందించారు.

## గట్టాయిగూడెంలో కేటీపీయస్ ఉద్యోగి మృతదేహం కలకలం.

పాల్వంచ,మే 31,ప్రభాత వార్త:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం గట్టాయిగూడెంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కేటీపీయస్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న సునీల్ అనే వ్యక్తి తన నివాసంలో మృతిచెందిన స్థితిలో కనిపించాడు.స్థానికుల సమాచారం ప్రకారం,సునీల్ గత మూడు రోజులుగా ఇంటి బయట కనిపించకపోవడంతో పాటు ఇంటి నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వ్యక్తమైంది.దీంతో పొరుగువారు పోలీసులకు సమాచారం అందించారు.ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటిని పరిశీలించగా సునీల్ మృతదేహం లభ్యమైంది. మృతదేహం ఇప్పటికే ఉబ్బిన స్థితిలో ఉండటంతో ఆయన కొన్ని రోజుల క్రితమే మృతిచెందినట్లు భావిస్తున్నారు.పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతికి గల కారణాలు,ఇతర వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తల్లాడ హైస్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**34 సంవత్సరాల తరువాత కలయిక**

**ఎండను సైతం లెక్క చేయకుండా హాజరు**

**1.20 లక్షలతో సరస్వతిదేవి విగ్రహం, గ్రిల్స్ ఏర్పాటు..**

**పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్న విద్యార్థులు....**

తల్లాడ మే 31 ప్రభాతవార్త:



తల్లాడలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992!! 93 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకొని ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలుసుకొని బాగోగులను అడిగి తెలుసుకుని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ తమ కుటుంబ సమేతంగా హాజరై ఆనందంగా గడిపారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఎక్కడెక్కడో స్థిరపడి ఆదివారం తల్లాడ లో నిర్వహించిన సమ్మేళనానికి తరలివచ్చి చదువుకున్న పాఠశాలకు కలిసివచ్చి అభిప్రాయాలను పంచుకున్నారు ఈ సందర్భంగా స్టేజీపై తమ అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. పాఠశాలలో తమకు గుర్తుగా 1.20 లక్షలతో సరస్వతి దేవి విగ్రహాన్ని, గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులందరూ నగదు వేసుకొని తమకు గుర్తుగా చదువుల తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గురువులు వెంకటరెడ్డి, కిషోర్, కృష్ణయ్య, హైమావతి, తిరుపతిరావు, పూర్వ విద్యార్థులు కళ్యాణి మెడికల్ అధినేత వేములపల్లి నరసింహారావు, చిత్తలూరి నరసింహారావు, రాయల సురేష్, రామకృష్ణ, ప్రసాద్, అనుమోలు సర్వేశ్వరరావు, ఉష, కవిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## 10 వ రోజుకు చేరిన వీ ఎల్ వో ల సమ్మె

తల్లాడ మే 31 ప్రభాతవార్త

వి ఎల్ వో లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన శాంతియుత ఆందోళన ఆదివారం పదో రోజుకు చేరింది ఈ సందర్భంగా వారు ముఖానికి నల్లదుస్తులు ధరించి నిరసన తెలిపారు అనంతరం మాట్లాడుతూ తాము తమకు కనీస వేతనం 20000 రూపాయలు ఇవ్వాలని సీసీలుగా పదోన్నతి కల్పించాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు అందజేసి వేచి చూడగా ఫలితం లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో సమ్మెకు దిగగా ప్రభుత్వం నేటి వరకు చర్చలకు పిలవకపోవడం శోచనీయమని జేఏసీ నాయకురాలు ఆరోపించారు ప్రభుత్వం ఇప్పటికైనా ఆందోళన చేస్తున్న తమ సమస్యలపై చర్చకు రావాలని లేనిపక్షంలో భవిష్యత్తులో జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# జాతీయ సాహిత్య సదస్సుకు ఎంపికైన ప్రసాద్ బాబు వ్యాసం

**- కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జూన్ 16, 17 తేదీల్లో జాతీయ సదస్సు**

**- సాహిత్యంభాషలో నూతన దిశలు అంశంపై పరిశోధన**



**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :** జ్ఞానాన్వేషణకు అక్షరరూపం ఇచ్చే పరిశోధనలే సమాజ పురోగతికి మార్గదర్శకాలని యువ పరిశోధకుడు పి.ఎస్.వి. ప్రసాద్ బాబు నిరూపించారు. విద్యా పరిశోధనా రంగంలో ఆయన మరో విశిష్ట ఘట్టాన్ని నమోదు చేస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక జాతీయ సాహిత్య సదస్సుకు ఆయన సమర్పించిన పరిశోధన వ్యాస సారాంశం (అబ్‌స్ట్రాక్ట్ ) ఎంపికైంది.

## - జూన్ 16, 17 తేదీల్లో సదస్సు

సాహిత్యం మరియు భాషలో నూతన దిశలు,స్వరాలు, ప్రక్రియలు, సాంకేతికతలు అనే సమకాలీన అంశంపై ఈ రెండు రోజుల జాతీయ సదస్సు 2026 జూన్ 16, 17 తేదీల్లో వైభవంగా జరగనుంది. ఈ విషయాన్ని సదస్సు నిర్వాహకురాలు, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఆర్. మేఘనా రావు అధికారికంగా ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి అందిన అనేక పరిశోధన వ్యాసాలను నిపుణుల బృందం సమగ్రంగా పరిశీలించిందని ఆమె తెలిపారు. విద్యా విలువలు, సాహిత్య దృక్పథం, సమకాలీనత మరియు పరిశోధనా ప్రామాణికత ఆధారంగా చేసిన ఈ ఎంపికలో పి.ఎస్.వి. ప్రసాద్ బాబు వ్యాస సారాంశం ప్రత్యేక ప్రశంసలు అందుకోవడం విశేషం.ఈ జాతీయ సాహిత్య సదస్సుకు కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ ) ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి ప్రధాన పరిరక్షకులుగా వ్యవహరిస్తున్నారు.జాతీయ స్థాయి సదస్సుకు తన పరిశోధన వ్యాసం ఎంపిక కావడంపై పి.ఎస్.వి. ప్రసాద్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశోధన అనేది కేవలం విద్యా ప్రక్రియ మాత్రమే కాదు, సమాజ ఆలోచనలకు కొత్త వెలుగులు నింపే సాధనం అని ఈ గుర్తింపు నాలో బాధ్యతను, భవిష్యత్తులో మరిన్ని విలువైన పరిశోధనలు చేయాలనే సంకల్పాన్ని పెంచిందని పేర్కొన్నారు.

తన పరిశోధనకు సంబంధించిన సమాచారాన్ని గూగుల్ ఫారమ్ ద్వారా ఆంగ్ల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యా రంగ నిపుణుల నుండి సేకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అనుభవజ్ఞుల సూచనలు పరిశోధనకు మరింత ప్రామాణికతను తీసుకువస్తాయని, సమాజ మార్పులకు అనుగుణంగా భాషా బోధన, సాహిత్య దృక్పథాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలను అధ్యయనం చేయడమే తన పరిశోధన ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

యువ పరిశోధకులను ప్రోత్సహిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఈ సదస్సు విద్యా ప్రపంచానికి కొత్త దిశానిర్దేశం చేయనుందని, ప్రసాద్ బాబు సాధించిన ఈ విజయం యువతలో పరిశోధనా స్ఫూర్తిని పెంపొందిస్తుందని పలువురు విద్యావేత్తలు ప్రశంసించారు.

# భద్రాచలంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ ప్రత్యేక సేవల ప్రారంభం!

**- రాధా హాస్పిటల్స్‌తో చేతులు కలిపిన ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రం**

**- నేడు ఒయాసిస్ జనని బస్సు యాత్రను ప్రారంభించనున్న ఎమ్మెల్యే డా.తెల్లం**



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా వేలాది మంది దంపతుల జీవితాల్లో సంతాన భాగ్యాన్ని అందిస్తూ, ఆనందాన్ని నింపుతున్న ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రం ఒయాసిస్ ఫెర్టిలిటీ ఇప్పుడు స్థానిక రాధా హాస్పిటల్స్ భాగస్వామ్యంతో భద్రాచలంలో తన ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా రాధా హాస్పిటల్ నిర్వాహకురాలు డా. అలీనా శాంతి మాట్లాడుతూ.. అత్యాధునిక వైద్య సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చికిత్సలు ఇకపై స్థానికంగానే లభించనున్నాయని, కేంద్రంలో ప్రముఖ గైనకాలజిస్ట్ మరియు ఫెర్టిలిటీ నిపుణులు డాక్టర్ అలీనా శాంతి తమ అమూల్యమైన సేవలను అందించనున్నారని తెలియజేశారు.ప్రతి ఒక్కరిపై వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ, ఆధునిక వైద్య సాంకేతికతతో తల్లిదండ్రులు కావాలనే దంపతుల కలను నిజం చేసేందుకు ఒయాసిస్ ఫెర్టిలిటీ, రాధా హాస్పిటల్స్ సంయుక్తంగా కట్టుబడి ఉన్నాయని అన్నారు. ఈ ప్రత్యేక సేవల ప్రారంభోత్సవంలో భాగంగా నేడు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం వరకు రాధా హాస్పిటల్ ఆవరణలో ఒయాసిస్ జనని బస్సు యాత్ర ప్రత్యేక ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ బస్సు యాత్రను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. కావున సంతానలేమి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

# ఘనంగా ఆదివాసిల కొర్రాజుల కొలుపు జాతర ప్రారంభం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం సీతానగరం( నడిగడ్డ)లో తరతరాలుగా ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతో నిర్వహిస్తున్న కొర్రాజుల కొలుపు జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది ఉదయం పందిరి ముహూర్తాన్ని నిర్వహించిన పూజారులు పెద్దలు గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి సాయంత్రం పవిత్ర గోదావరి నది లో గంగా స్థానం గావించారు కొర్రాజుల దేవరను అలంకరించారు రాజు గొడుగు దేవర గొడుగులను ఆవిష్కరించారు అనంతరం ఊరేగింపుగా గ్రామస్తుల పూజలు అందుకుంటూ ఆలయానికి దేవర్లను దేవుళ్లను తీసుకొచ్చారు అనంతరం రాత్రి డప్పు వైద్యాలతో సంబరాలు నిర్వహించి ఆదివాసి నృత్యాలు రేల పాటలు రేలా డాన్సులతో యువత మహిళలు సందడి చేశారు ఐదు రోజులపాటు జరిగనున్న ఈ జాతర మహోత్సవంలో రెండో రోజు కార్యక్రమంలో భాగంగా నైవేద్య పూజ సంబరాలు నిర్వహించనన్నట్లు మూడవరోజు దేవరజెండాలతో స్థానిక గ్రామాలను సందర్శించడం నాలుగవ రోజు (బుధవారం) భక్తులు మొక్కుబడులు చెల్లించుట సాయంత్రం భూదేవి గంగా స్నానాలు అనంతరం కొర్రాజుల దేవర రాజు గొడుగు దేవరజెండాలతో ఇంటింటికి తిరిగి పూజలు అందుకోనున్నట్లు ఐదవ రోజు గురువారం వనదేవర గ్రామ ప్రదేశం జరిగిన అనంతరం వనాలను (సరులు ) (మూడు పెద్ద వృక్షాలు) వేలాది మంది ప్రజలు మోసుకుంటూ గ్రామ పోలిమేరలలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించినట్లు పూజారులు తెలిపారు ఆదివాసీలు అత్యంత విశ్వాసంగా పవిత్రంగా భావించే ఈ వనం తిరుగు మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించ డానికి వేలాదిమంది ప్రజలు తరలివస్తారని వారు తెలిపారు గురువారం రాత్రి గ్రామంలో చిన్న పెద్ద కుటుంబ సభ్యులు అందరూ కలిసి జాతర వద్దకు తరలి వెళ్లి పెద్ద చిన్న తేడా లేకుండా యువతి యువకులు ఆదివాసీ నృత్యాలు ఆటపాటలతో తెల్లవారులు సందడి చేస్తారు. రాత్రి 12 గంటలకు అఖండ జ్యోతి తో అగ్నిగుండం వెలిగించి శుక్రవారం తెల్లవారుజాము 5 గంటలకు దేవతలు అగ్నిగుండం దాటుకుంటూ వెళ్లడంతో జాతర ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారుఈ జాతర మహోత్సవ కార్యక్రమంలో ప్రధాన పూజారి కొమరం శ్రీనివాసరావు పెద్ద పూనెం ధర్మయ్య గ్రామ పటేల్ కొమరం దామోదరరావు గ్రామ పెద్దలు పూనెం వెంకటస్వామి గౌరారపు సాంబశివరావు గౌరారపు నరసయ్య పోడియం జానకిరావు ముసలయ్య పోడియం హర్షవర్ధన్ మహిళలు గ్రామస్తులు యువత పాల్గొన్నారు.






# భద్రాచలం దేవస్థానంలో నిజాయితీ చాటుకున్న ఎస్పీఎఫ్ సిబ్బంది

**- బాధితురాలికి బ్యాగ్ అందజేత**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పోలీసు బలగాలు తమ నిజాయితీని చాటుకున్నాయి. ఆలయ దర్శనానికి వచ్చి పొరపాటున రూ.10 వేల నగదు, వన్ గ్రామ్ గోల్డ్ ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను వదిలేసి వెళ్లిన ఓ మహిళా భక్తురాలికి సిబ్బంది దానిని సురక్షితంగా అందజేశారు. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్‌కు చెందిన సరితా రెడ్డి అనే మహిళా భక్తురాలు ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో స్వామివారి దర్శనార్థం భద్రాచలం ఆలయానికి వచ్చారు. దర్శనం అనంతరం ఆమె తన హ్యాండ్ బ్యాగ్‌ను ఆలయ ప్రాంగణంలోనే మర్చిపోయి వెళ్లిపోయారు. ఆ బ్యాగ్ అక్కడ విధుల్లో ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బంది కంటపడింది. సిబ్బంది ఆ బ్యాగ్‌ను తెరిచి చూడగా అందులో రూ. 10వేల నగదు, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, మరియు ఆధార్ కార్డు ఉన్నాయి. బ్యాగులో ఉన్న ఆధార్ కార్డు నంబర్ ఆధారంగా ఎస్పీఎఫ్ సిబ్బంది బాధితురాలి ఫోన్ నంబర్‌ను సేకరించి, ఆమెను సంప్రదించారు. సమాచారం అందుకున్న సరితా రెడ్డి వెంటనే ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గుంజా శ్రీనివాస్ మరియు సిబ్బంది కలిసి సదరు హ్యాండ్ బ్యాగ్‌ను, అందులోని నగదు, బంగారాన్ని బాధితురాలికి భద్రంగా అందజేశారు. పోగొట్టుకున్న తన బ్యాగ్ తిరిగి దొరకడంతో సరితా రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ.. ఎస్పీఎఫ్ సిబ్బందికి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిబ్బంది చూపిన నిజాయితీని ఆలయ అధికారులు, తోటి భక్తులు అభినందించారు.

# పొగాకు వల్ల ఆరోగ్య సమస్యలు

**- ప్రజలకు అవగాహన కల్పించిన దుమ్ముగూడెం**

**మండల పార లీగల్ వాలంటీర్ రమణారెడ్డి**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** పొగాకు పొగాకు వలన కలిగే నష్టాలపై దుమ్ముగూడెం మండల పారా లీగల్ వాలంటీర్ పిలక వెంకట రమణారెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని గుబ్రాల బైలు గ్రామం వద్ద పొగాకు వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా రమణారెడ్డి వారితో మాట్లాడుతూ పొగాకు వలన నోటి క్యాన్సర్ ఊపిరితిత్తుల క్యాన్సర్, దంతాలు మరియు నోరు చిగురు వ్యాధి పళ్ళు పసుపు రంగు దుర్వాసన రుచి తెలియకపోవడం పొగ తాగడం వల్ల ఆయాసము పక్షవాతము పొగాకు వల్ల రక్తనాళాలను పాడు చేస్తుందని ఊపిరితిత్తులు దెబ్బతింటాయని వాటి వల్ల జరిగిన నష్టాలు గురించి ప్రజలకు వివరించారు ఇప్పటికైనా పొగాకు కు దూరంగా ఉండాలని వారికి అవగాహన కల్పించారు.



# పుష్కర స్నానం ఆచరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మక్కన్ సింగ్

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు**

**ఘనంగా స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు**

కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాతవార్త



గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ పుష్కర స్నానాలు ఆచరించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పవిత్ర క్షేత్రానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్‌లకు ఆలయ అర్చకులు, జిల్లా ఉన్నతాధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. త్రివేణి సంగమ తీరంలో శాస్త్రోక్తంగా సంకల్పం చెప్పుకుని, వేద మంత్రోచ్చారణల మధ్య వారు పుష్కర స్నానాలు పూర్తి చేశారు. అనంతరం నదీ మాతకు ప్రత్యేక హారతులు ఇచ్చి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. పుష్కర స్నానం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి స్తూ ఈ పవిత్ర స్నానం ఆచరించినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని త్రివేణి సంగమ క్షేత్రంలో ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లుపుష్కర క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులను కల్పించిందని మంత్రి స్పష్టం చేశారు. ఘాట్ల వద్ద భద్రతా చర్యలు, తాగునీరు, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో శ్రీ మాధవనంద సరస్వతి స్వామీజీని దర్శించుకున్న మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు..

**ప్రభుత్వ ఏర్పాట్లపై స్వామీజీ ప్రశంసలు...**

మహదేవపూర్, మే 31, ప్రభాతవార్త :



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా 11వ రోజు ఆదివారం కాళేశ్వరం విచ్చేసిన పూజ్య శ్రీ మాధవనంద సరస్వతి స్వామీజీని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్, సీడబ్ల్యూసీ సభ్యులు గొడుగు రుద్రరాజు పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల స్వామీజి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. 11వ రోజు కాళేశ్వరానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ...పుష్కరాలు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యం కలిగినవని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పవిత్ర స్నానాలు చేయడం ఆనందదాయకమని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా, స్వామీజీ రాష్ట్రం మరియు దేశ ప్రజల సౌభాగ్యంకోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత త్రాగునీటి బోర్ ప్రారంభం

వైరా టౌన్ మే 31 (ప్రభాతవార్త)

వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులు, రైతు కూలీలు మరియు గ్రామీణ ప్రజల త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పుణ్యపురం గ్రామ పరిధిలో ఉచిత త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేశారు. ఈ బోర్ ద్వారా పుణ్యపురం, ముద్దునూరు, కేశవాపురం తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు మరియు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ త్రాగునీటి బోర్‌ను వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టినరోజుల పేరుతో అనేక మంది అనవసర ఖర్చులు చేస్తుంటారని, అయితే డాక్టర్ కాపా చంద్రకళ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రజా సంక్షేమమే లక్ష ్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, ప్రజా ప్రతినిధులు మరియు సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ దంపతులు శ్రీమతి మరియమ్మ కృష్ణ, నాగేశ్వరరావు, మచ్చా బుజ్జి, మట్టూరు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ లగడపాటి ప్రభాకరరావు, ఉంద్రు శ్యాంబాబు, పుల్లారావు లగడపాటి శ్రీచరిత తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరానికి పోటెత్తిన భక్తులు

**ఒక్కరోజే సుమారు 3 లక్షల మంది రాక**

**ఆలయ చైర్మన్ మోహన్ శర్మ వెల్లడి**

మహదేవపూర్, మే 31, ప్రభాతవార్త



సరస్వతి అంత్య పుష్కరాల 11వ రోజు కాళేశ్వరం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. ఒక్కరోజే సుమారు 3 లక్షల మంది భక్తులు కాళేశ్వరం చేరుకుని సరస్వతి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ శర్మ తెలిపారు. భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. స్నాన ఘాట్లు, తాగునీరు, వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణ, ప్రత్యేక క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లను అందుబాటులో ఉంచి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పుష్కరాల 11వ రోజు కావడంతో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారని చెప్పారు. భక్తులు ప్రశాంతంగా పుణ్యస్నానాలు చేసి స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోహన్ శర్మ వెల్లడించారు. పుష్కరాల చివరి రోజు సోమవారం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని, దాదాపు 10 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశముందని ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా అదనపు సిబ్బంది, ప్రత్యేక క్యూలైన్లు, తాగునీరు, పారిశుధ్య, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. చివరి రోజు వచ్చే ప్రతి భక్తుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానం చేసి స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. భక్తుల సేవే మా లక్ష ్యం... చివరి రోజు వచ్చే ప్రతి భక్తుడికి మెరుగైన సౌకర్యాలు అందిస్తాం అని చైర్మన్ మోహన్ శర్మ తెలిపారు.

## పుష్కర స్నానం ఆచరించిన దేవదాయ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్

కాళేశ్వరం(పలిమెల), మే 31, ప్రభాతవార్త



సరస్వతి నది అంత్య పుష్కరాల ముగింపు పర్వంలో భాగంగా దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ తన కుటుంబ సభ్యులతో కలిసి పుష్కర స్నానం ఆచరించారు. నదీ తీరంలో శాస్త్రోక్తంగా సంకల్పం చెప్పుకుని, పుష్కర విధులను నిర్వహించారు. అనంతరం స్థానిక ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ పర్యటనలో దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ (ఆర్ జేసీ) రామకృష్ణ రావు మరియు ఇతర ఉన్నతాధికారులు ముఖ్య కార్యదర్శి వెంట ఉన్నారు. పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు కల్పించిన సౌకర్యాలను, భద్రతా ఏర్పాట్లను ఈ సందర్భంగా అధికారులు పరిశీలించారు. అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో, అంత్య పుష్కరాల ముగింపు రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## ప్రీ ప్రైమరీ సెక్షన్ కొరకు అనుమతి మంజూరు చేయాలి

**డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, అశోక్, తిరుపతి**

గణపురం, మే 31,ప్రభాతవార్త,

గణపురం జిల్లాలో ప్రీ ప్రైమరీ సెక్షన్ కొరకు అనుమతి మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రీ ప్రైమరీ సెక్షన్కు అనుమతి ఇవ్వాలని డి టి ఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అశోక్ ఎ తిరుపతి!! డిమాండ్ చేశారు, ఆదివారం!! మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఆవరణలో జరిగిన డిటిఎఫ్ మండల్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో సుమారు 130 ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ మంజూరికి అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసుకుంటే 41 మాత్రమే అనుమతి మంజూరు చేశారని పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పుతూనే మరోవైపు పాఠశాలలను నిర్వీర్యం చేసే ఈ విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 15 వేల ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ ను నడిపిస్తే పాఠశాలలు మూతపడకుండా నడుస్తాయని అన్నారు, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి దరఖాస్తు చేసుకున్న ప్రతి పాఠశాలకు ప్రీ ప్రైమరీ సెక్షన్ మంజూరు చేయాలని కోరారు.!! జిల్లా కార్యదర్శి ఎస్ వీరన్న మాట్లాడుతూ జీవో నెంబర్ 19 0 ప్రకారంగా వెంటనే డిప్యూటేషన్లు ప్రారంభించి అమలు చేయాలని దీని మూలంగా జీవో నెంబర్ 317 లో నష్టపోయిన వారికి కొంతమేరకైనా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. తదనంతరం ఎస్ వీరన్న ఎన్నికల అధికారిగా వ్యవహరించి!! !!గణపురం మండ!!ల నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా చేరాల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా సురేందర్, ఉపాధ్యక్షులుగా రాజు, ఆడెపు చంద్రకళ,!! కార్యదర్శిగా తిరుమల్ రెడ్డి, కుందే సుస్మిత, సుమలత, జిల్లా కౌన్సిలర్స్, వెంకటేశ్వర్ల చారి, లక్ష్మారెడ్డి, జయ, ఉదయశ్రీ, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

రేగొండ మే 31 ప్రభాతవార్త :



చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన గొరికొత్తపల్లి మండల కేంద్రంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గోరి కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన కట్ల సతీష్ (33) వృత్తిరీత్యా ఆదివారం ఉదయం గ్రామ శివారులోని బొక్కి చెరువులోకి చేపల వేటకు వెళ్లాడు. ఈ క్రమంలో చేపలు పడుతుండగా చేపల కోసం వేసిన వల లో చిక్కుకొని ప్రమాదవశత్తు మృతి చెందినట్లు ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి తెలిపారు. మృతుని భార్య మౌలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సతీష్ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతునికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతి చెందిన సతీష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

భూపాలపల్లి, మే31, ప్రభాతవార్త

సింగరేణి ఎన్నికల్లో గని కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో జరిగిన 7వ ధఫా గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి 5, ఐఎన్‌టియుసి 6 డివిజన్‌లలో ప్రాతినిధ్య హోదాను దక్కించుకోగా ఏఐటియుసి గుర్తింపు సంఘంగా నిలిచిందన్నారు. సింగరేణి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు, కార్మికులకు సీనియారిటి ప్రకారం క్వార్టర్స్ అలాట్‌మెంట్, 250 గజాల ఇంటి స్థలం, పని స్థలాల్లో పనిముట్లు, సింగరేణిలో భూగర్భ గనులను ఏర్పాటు చేయాలన్నారు. కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యసదూపాయం కల్పించటం కోసం అత్యాదునిక పరికరాలు, వైద్య సిబ్బందిని నియమించాలని, బదిలీలు, ప్రమోషన్‌లు పారదర్శకంగా నిర్వహించాలని, వారసత్వ ఉద్యోగాలను కొనసాగించాలని, అన్ని ఏరియాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్‌లను వెంటనే అందజేయాలని కోరారు. ఆదాయపు పన్ను విషయంలో పార్లమెంట్‌లో బిల్లు తీసుకువచ్చేందుకు ఒత్తిడి తీసుకురావాలని, రిటైర్‌మెంట్ కార్మికులకు కనీసం పెన్షన్ 15 వేలు అందజేయాలని చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

పాల్వంచ,మే 31,ప్రభాతవార్త :





ప్రాంతంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ యువజన నాయకులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు ..ఆర్ఆర్ఆర్ (రామసహాయం రఘురాం రెడ్డి)..లను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి, ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు అజ్మీరా జగదీష్ కుమార్ (మాజీ సర్పంచ్), భూక్యా శంకర్ (మాజీ ఎంపీటీసీ), మెస్సు ప్రవీణ్, తేజావత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సీఎస్ఆర్ అవార్డును దక్కించుకున్న నవ లిమిటెడ్



**పాల్వంచ, మే 31, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఐటీసీ కాకతీయలో ఈనెల 30న నిర్వహించిన "హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 202526 సీఎస్ఆర్ అవార్డ్స్" కార్యక్రమంలో నవ లిమిటెడ్ ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ అవార్డును అందుకుంది. త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎస్. నంద చేతుల మీదుగా నవ లిమిటెడ్ ప్రతినిధులు కంపెనీ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు వి.ఎస్.ఎన్. రాజు, సీఎస్ఆర్ మేనేజర్ సీహెచ్. శ్రీనివాసరావు, సామాజిక అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాసరావు అవార్డును స్వీకరించారు. ఆరోగ్యం, విద్య, జీవనోపాధి తదితర రంగాల్లో సామాజిక అభివృద్ధి కోసం నవ లిమిటెడ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు తెలంగాణ ఆపరేషన్స్ యూనిట్ హెడ్, ఉపాధ్యక్షుడు రియర్ అడ్మిరల్ ఎల్.వి. శరత్ బాబు (వి) తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఏ అధ్యక్షుడు ఎ. దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం. శరత్ చంద్ర, కార్యదర్శి శ్రీనివాసు దేవన్, ఖజానాదారు సి. రమేష్ లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి ఎస్. నందన తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది..

- టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) అధ్యక్ష కార్యదర్శులు కల్లోజి శ్రీనివాసరావు, ఎండి షఫీ..
- జర్నలిస్టుల సంక్షేమం కోసం అల్లం నారాయణ సేవలు అభినందనీయం ..
- టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి ..
- ఘనంగా రజతోత్సవ ముగింపు వేడుకలు



**కొత్తగూడెం టౌన్, మే 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు, టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవిలు అన్నారు. టీజేఎఫ్ సంగం ఏర్పడి 25 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా రజోత్సవ ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరిగింది. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీజేఎఫ్ నాయకులు కల్లోజి శ్రీనివాసరావు వట్టి కొండ రవి, జిల్లా కార్యదర్శి ఎండి షఫీలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు అల్లం నారాయణ టీజేఎఫ్ సంఘాన్ని స్థాపించి రాష్ట్ర సాధనలో




జర్నలిస్టులందరిని భాగస్వాములను చేయడం జరిగిందన్నారు. సంఘం వ్యవస్థాపకుడు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్గా ఉన్న అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాగితపు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, కృష్ణంరాజు, కృష్ణారావు, దుర్గ, పాపారావు, వీరు నాయక్, తారక్, అశోక్, శ్యామ్, రాందాస్, ఫయుం, నరేష్, కంచు శ్రీను, రామకృష్ణ, ధర్మ, కాకటి బాబు, క్రాంతి, యోహాన్, రత్నాకర్, రమణ, రామారావు, హుస్సేన్, రవీందర్, నరసింహారావు, సురేష్, మొగిలి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పునఃపరిశీలనపై బిజెపి శిక్షణా తరగతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 31:**



భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నియమించుకున్న బ్లాక్ లెవల్ ఏజెంట్లకు ఆదివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో కొత్త ఓటర్లను నమోదు చేయడం, డూప్లికేట్ మరియు నకిలీ ఓటర్లను తొలగించడం, ఓటర్ల వివరాల్లో ఉన్న పొరపాట్లను సరి చేయడం, పూర్తిస్థాయి కచ్చితమైన ఓటర్ జాబితా రూపొందించడం వంటి ప్రక్రియను ఎన్నికల కమిషన్ చేపట్టబోతున్నట్లు తెలిపారు. కావున బిజెపి తరఫున నియమించబడిన వారందరూ ఇంటింటి సర్వేలో పోలింగ్ బూతులు వారీగా అధికారుల వెంట పాల్గొని నిజమైన ఓటర్లకు న్యాయం జరిగే విధంగా, నకిలీ ఓటర్లను గుర్తించి ఎన్నికల అధికారులకు తెలియజేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భూక్య రమేష్, మాజీ మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, నిమ్మటూరి రామారావు, ధారావత్ బాలకిషన్, కిష్టంశెట్టి గోపాలరావు, భూక్య చరణ్, పురేటి వెంకటేశ్వర్లు, నర్వనేని కృష్ణ, నవీన్, పృధ్వి, పదిమల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# బాల్క సుమన్‌ను అరెస్టు చేయడన్ని ఖండిస్తున్నాం

**- కాపు కృష్ణ టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి**

రుద్రంపూర్, మే 31 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభ్నుత్వ సింగరేణి కార్మిక, రైతు వ్యతిరేక చర్యలను ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అరెస్టు చేయడాన్ని ఖండించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ మాట్లాడడం జరిగింది. టీబీజీకేఎస్ కార్యాలయం లో జరిగిన అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తొలి మలిదశ పోరాటాలలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రజాస్వామ్యంపై విశ్వాసంతోటే పోరాడి ద్రోహులను తరిమికొట్టి స్వరాష్ట్రాన్ని సాధించుకున్న విషయం మర్చిపోరాదని పేర్కొన్నారు. నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమకారులపై తుపాకులు ఎక్కుపెట్టిన భయపడకుండా అహింసాయుత పద్ధతిలో ఎదుర్కొన్న చరిత్ర గులాబీ పార్టీదని వెల్లడించారు. మిలిటెంట్ ఉద్యమ స్వభావాలను వివరిస్తూ పేర్కొన్న అంశాలను ముందు వెనక కట్ లు పెట్టి హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడారని కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయడానికి టీబీజీకేఎస్ తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర ప్రభుత్వం బాల్క సుమన్ అరెస్టు చేపించడం ఖండిస్తున్నామని బెదిరింపు చర్యలతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోలేరని బాల్క సుమన్ కు మద్దతుగా టీబీజీకేఎస్ నిలబడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను అప్పుల కుప్పగా మార్చి దివాలా స్థితికి తీసుకు వచ్చిందని దానిని కార్మిక దృష్టి నుండి మరల్చడానికి బాల్క సుమన్ అరెస్టు చేపించారని దుయ్యబట్టారు. వైస్ ప్రెసిడెంట్స్ గడప రాజయ్య తుమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు జాయింట్ సెక్రటరీ వసికర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ మెంబర్లు కాగితపు విజయ్ కుమార్, శ్రీనివాస్, శంకర్, వెంకటేష్ శ్రీనివాస్, జైపాల్, సందీప్ శ్రావణ్ అమరేందర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డుల పేరిట జీతాల్లో కోతలు అన్యాయం

**– టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బార్మవత్ సూక్య**

**పాల్వంచ,మే 31,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆరోగ్య పథకానికి సంబంధించిన పూర్తి స్థాయి మార్గదర్శకాలు విడుదల చేయకుండానే మే నెల జీతాల్లో 1.5 శాతం కోత విధించడం అన్యాయమని టిపిటిఎఫ్ పాల్వంచ మండల అధ్యక్షులు బార్మవత్ సూక్య విమర్శించారు. ఆరోగ్య కార్డుల జారీ విధానం, గుర్తింపు పొందిన ఆస్పత్రుల జాబితా, అందుబాటులో ఉండే వైద్య సేవల వివరాలు ఇంకా ప్రకటించకపోయినా జీతాల్లో కోతలు విధించడం ఖండనీయమన్నారు. ఉద్యోగుల వివరాల నమోదు ప్రక్రియ కూడా పూర్తికాకముందే ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కోతలు విధించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే నమోదు విధానం ఎలా ఉంటుందనే అంశంపై కూడా స్పష్టత లేదని తెలిపారు. ఆరోగ్య కార్డుల అమలుకు ముందు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించి స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకంలో చేరేందుకు ఆసక్తి ఉన్న ఉద్యోగులకే కోతలు విధించాలని, ఇప్పటికే మే నెల జీతాల్లో కోతపడ్డ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షి ంచకపోతే పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని బార్మవత్ సూక్య హెచ్చరించారు.

# మేడే స్ఫూర్తి నిత్యం ఆచరణలో ఉండాలి

## - పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు



**బోనకల్, ప్రభాతవార్త:** మేడే స్ఫూర్తి నిత్య జీవితంలో ఆచరణలో ఉండేలా సమాజంలో మార్పు కోసం పోరాడాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం సిపిఎం కార్యాలయంలో మేడే స్ఫూర్తి నిత్య ఆచరణ అంశంపై సెమినార్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. 1886 చికాగో నగరంలో హే మార్కెట్ లో రక్తం చిందించి ప్రాణత్యాగంతో కార్మికులు పోరాడి సాధించుకున్న విజయం గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు అందరూ మే ఒకటో తేదీన జరుపుకునే పండుగ మేడే అన్నారు. కుల,మత,వర్గ,వర్ణ , లింగ, ప్రాంతీయ భేదాలతో సంబంధం లేకుండా మనుషులందరూ అంతర్జాతీయ దృక్పథంతో ఐక్యంగా వేడుకలా మేడే స్ఫూర్తి నిత్యం నిలిచి ఉంటుందన్నారు. ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, ఎనిమిది గంటల వ్యక్తిగత జీవితం ఉండాలనే హక్కు సాధించినా నేటికీ ప్రపంచ వ్యాప్తంగా శ్రమ దోపిడీ కొనసాగుతుండడం దుర్మార్గం అన్నారు. మనిషి పని, విశ్రాంతి సమయం పోగా మిగిలిన ఎనిమిది గంటల సమయంలో తనను తాను చైతన్యపరచుకుంటూ శ్రమ జీవులు ఎలా దోపిడీకి గురవుతున్నారనేది చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమం సమిష్టిగా, పట్టుదలతో, దీక్షగా చేయాలన్నారు. మేడే స్ఫూర్తి ఒక్క రోజు పండుగలా జరుపుకునేది కాదని వర్గరహిత సమాజం ఏర్పడేదాకా, ఏర్పడిన తరువాత కూడా కొనసాగించాల్సిన బాధ్యత మనుషులందరిపైనా ఉందన్నారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ పని గంటలు తగ్గాలి తప్ప పెరగకూడదనీ, పెట్టుబడి వికృత చేష్టలు ఫలితంగా పని వేళలు, పని గంటలకు అదుపు లేకుండా మానవీయ విలువలు విధ్వంసం అవుతున్నాయన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో మనిషి తనను తాను కోల్పోతుండడం బాధాకరం అన్నారు. దోపిడీ రహిత సమాజం కోసం కృషి చేయడం ద్వారా మేడే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిలార్ సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళి, గూగులోతు నరేష్, బూర్గుల అప్ప చారి, చలమల హరికిషన్, బొప్పాల రమేష్, చేపూరి వెంకటేశ్వర్లు, ఎస్కే మీలార్, ఉప్పర శ్రీను, బోయినపల్లి వీరబాబు, కుక్కల కోటేశ్వరరావు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

## - డిపో ఎదుట నిరసన చేసిన ఆర్టీసీ జేఏసీ




**మధిర మే 31 ప్రభాతవార్త:**

ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మధిర డిపో జేఏసీ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే ఆదివారం ను నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర డిపో కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరసన వ్యక్తం చేశారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూ , ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జూన్2న "అపాయింట్మెంట్ డే" ను అధికారికంగా ప్రకటించి, పెండింగ్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్ల సాధన కోసం మధిర డిపో గేటు వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కారం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో జేఏసీనాయకులు షేక్ నాగుల్ మీరా, ఎం. రామచంద్రరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మధిరకు వచ్చిన కామ్రేడ్ బివి రాఘవులు

## - మధిర సిపిఎం నాయకుల స్వాగతం



**మధిర మే 31 ప్రభాతవార్త:**

సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ఆదివారం మధిరకు చేరుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ కాసాని ఐలయ్య స్థూప ఆవిష్కరణకు వెళ్లే క్రమంలో విజయవాడ నుండి శాతవాహన ఎక్స్ప్రెస్ లో మధిర కు వచ్చిన ఆయన కు సిపిఎం నాయకులు మడుపల్లి గోపాలరావు శీలం నరసింహారావు పడకంటి మురళి తోపాటు పలువురు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం బోడేపూడి భవన్ చేరుకున్న ఆయన సీనియర్ నాయకులతో ఈ ప్రాంత పరిస్థితులు రాజకీయ అంశాలు తనకు మధిర తో ఉన్న అనుబంధాల పరంపరలో భాగంగా పలువురి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రముఖ కవి విశ్రాంత ఉపాధ్యాయుడు సీనియర్ పార్టీ నాయకులు రామిశెట్టి రోశయ్య ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధిర నుండి ఆయన నేరుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బయలుదేరి వెళ్లారు.

# కమిషనర్‌కు ఘనంగా వీడ్కోలు

**మధిర మే 31 ప్రభాతవార్త:**



మధిర మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ను కాంగ్రెస్ నాయకులు ఈరోజు మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో తన వంతు పాత్ర మరువలేనిది అని అన్నారు. తను వెళ్లేచోట మరింత అభివృద్ధికి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర టౌన్ మాజీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనధన్ కుమార్, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, పాటిబండ్ల సత్యంబాబు, శ్రీనిధి అనిల్ నెహ్రూ, తన్నీరు రామకృష్ణ, సంగమేశ్వర రావు, మల్లెల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# క్యూ లైన్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు

## గోదావరిలో బోటింగ్ చేస్తూ లోతైన ప్రాంతాలపై ఎస్పీ హెచ్చరికలు

**మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త**



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఆదివారం కాళేశ్వరానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లలోని భక్తులను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పర్యవేక్షించారు. పుష్కర ఘాట్, త్రివేణి సంగమం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్వయంగా డ్రోన్ సహాయంతో పరిస్థితిని పర్యవేక్షి ంచి భక్తుల సంఖ్యను అంచనా వేశారు. భక్తుల వాహనాలకు ట్రాఫిక్ సమ స్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. అలాగే ఎస్పీ బోటింగ్ నిర్వహించి భక్తులు నదిలో లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భక్తులు సురక్షితంగా పుష్కర స్నానాలు ఆచరించేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ అవసరమైన సూచనలు అందించడం జరిగింది.




# పదోన్నతపై మధిర ఏడిఏ బదిలీ



**మధిర మే 31 ప్రభాతవార్త:**

మధిర వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న విజయచంద్ర పదోన్నతి పై మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా బదిలీ అయ్యారు. ఈమేరకు ఆదివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా మధిర ఏడిఏ గా ఎవరికి పోస్టింగ్ ఇవ్వలేదు.

# ఆలు లేదు చూలు లేదు.....ఇహెచ్ఎస్ కటింగ్ మొదలు

## - ఆర్థిక శాఖ అత్యుత్సాహం...

## - తీవ్రంగా ఖండించిన టిఎస్ యుటిఎఫ్..

## - సిఎం, డిప్యూటీ సిఎం జోక్యం చేసుకొని కోతలను రద్దు చేయాలి

బోనకల్, ప్రభాతవార్త:ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదు. హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్ఎస్ చందా 1.5 మినహాయింపు పై జిఒ ఇవ్వలేదు. కానీ ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5 కోత విధించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నది. విధివిధానాల గురించి అడిగితే ఆరోగ్య శాఖ ఇస్తుందని సమాధానం చెప్పిన ఆర్థిక శాఖ అధికారులు ఆ విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు. ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానే లేదు.నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5 కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో...అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తున్నది.రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలివేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని వారు హెచ్చరించారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షులు చిన్న రంగారావు మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు మండల కోశాధికారి పి నరసింహ రావు సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్రసింహ, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జల్లా కోటయ్య మండల ఉపాధ్యక్షురాలు కే. సౌభాగ్య లక్ష్మి ్ర,, కే .సురేష్, సిహెచ్ కోటేశ్వరరావు,ఏ నాగేంద్రయ్య, ఎం. నారాయణ, వి .రామారావు బి .నిర్మల, యు .గంగాభవాని, తదితరులు






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# గ్రేడ్ 2 గ్రంథ పాలకురాలిగా సూరేపల్లి లలిత కుమారి



**కొత్తగూడెం టౌన్, మే 31 ప్రభాతవార్త:**
జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో పదోన్నతి పై గ్రేడ్ 2 గ్రంథ పాలకురాలిగా సూరేపల్లి లలిత కుమారి ని నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈమేరకు ఆమె ఆదివారం ఉదయం జిల్లా కేంద్ర గ్రంథాలయ భద్రాద్రి కొత్తగూడెం లో గ్రేడ్ 2 గ్రంథ పాలకురాలిగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ కార్యదర్శి కే.కరుణకుమారి, గ్రంథపాలకురాలు జీ మణి మృదుల, ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ లు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం...



**పాల్వంచ టౌన్, మే 31 ప్రభాతవార్త:**
మండలంలోని తొగ్గూడెం పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ బదిలీ పై వెళ్తున్న సందర్భంగా గ్రామంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. గ్రామ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు, చూపిన అంకితభావం, ప్రజల పట్ల కలిగిన ఆప్యాయత గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.ఆయన బదిలీ వార్త తెలిసిన వెంటనే కొంతమంది గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒక ఉద్యోగిగా మాత్రమే కాకుండా గ్రామ కుటుంబ సభ్యుడిగా అందరితో మమేకమై సేవలందించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో చేసిన కృషి వెలకట్టలేనివని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో మీరు వ్యవహరించిన తీరు, లబ్ధిదారులకు అందించిన సహాయం, సమస్యల పరిష్కారంలో చూపిన నిబద్ధతకు గ్రామ ప్రజలందరూ మీకు రుణపడి ఉంటారు. ఆయన చేసిన సేవలకు గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారు. రవి కుమార్ గారి భవిష్యత్ జీవితం మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఎక్కడ పనిచేసినా ప్రజల మన్ననలు పొందాలని గ్రామ ప్రజలందరూ హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నారు. "మీరు మా గ్రామాన్ని విడిచి వెళ్తున్నా, మీరు చేసిన సేవలు, మీ జ్ఞాపకాలు మరియు మీపై ఉన్న అభిమానం మా హృదయాల్లో ఎప్పటికీ చెరగని ముద్రగా నిలిచిపోతాయి.

# పెద్దమ్మగుడిలో వైభవంగా చండీహోమం



**పాల్వంచ,మే 31,ప్రభాతవార్త:**
పౌర్ణమిని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురంజగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం చండీహోమం వైభవంగా నిర్వహించారు. దేవాలయ ఆవరణలోని యాగశాలలో వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలు, వేదఘోషలతో ఆలయం నుంచి యాగశాలకు తీసుకువచ్చి మండపారాధన, గణపతి పూజలు నిర్వహించారు. అనంతరం చండీహోమం నిర్వహించి పూర్ణాహుతితో కార్యక్రమాన్ని ముగించారు. ఈ హోమంలో 28 మంది దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండీహోమం అనంతరం అర్చకులు, వేదపండితులు పాల్గొన్న భక్తులకు ఆశీర్వచనాలు అందజేసి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా చేపట్టారు. ఆదివారం కావడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జిల్లా నలుమూలలతో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు విచ్చేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, ఒడిబియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులను భక్తులు చెల్లించుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాలు దేవస్థానంలో విజయవంతంగా నిర్వహించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# జూన్ 2న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట మహా ధర్నా

**- జిల్లాలో వున్న ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలి...**



**కొత్తగూడెం టౌన్, మే 31 ప్రభాతవార్త:**
ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతం వారు ఉద్యోగాలు, కాంట్రాక్టులు, ఉపాధి అవకాశాలు పొంది తెలంగాణ వారికీ తీరని అన్యాయం చేసినందున పోరాడి మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. రాష్ట్రం సాధించుకున్న తర్వాత సింగరేణి సంస్థలో అండర్ గ్రౌండ్ మైన్స్ లలో, ఓపెన్ కాస్ట్ గనులలో వర్కర్లను, టెండర్లను కూడా వేరే రాష్ట్రాల వారికి కట్టబెడుతున్నారు. ఈ ప్రాంత వాసులకు ఏది న్యాయం? సింగరేణి సంస్థ సీఅండ్ ఎండీ, డైరెక్టర్ (పా) ల ఆధ్వర్యంలో జూన్ 2 న ప్రకాశం స్టేడియంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఈ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గనులు, ఓపెన్ కాస్ట్ రెగ్యులర్ ఉద్యోగాలు, కాంట్రాక్ట్ ఉద్యోగాలు, ప్రభావిత గ్రామాల వారికి చేస్తున్న అభివృద్ధిని తెలియజేస్తూ సింగరేణి సంస్థ శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్ నాయక్ అన్నారు. ఆదివాసి పొలిటికల్ జాక్ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కొమరం బుచ్చయ్య, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల్య నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ నాయక్, హర్యా నాయక్, లచ్చు నాయక్, భారతీయ గొర్ బంజారా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు హుస్సేన్ నాయక్, రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా కార్యదర్శి మూడ్ వీరన్న నాయక్, చంద్రుగొండ మండల అధ్యక్షులు రాందాస్ నాయక్, హత్తిరాం నాయక్, కిషన్ నాయక్, కిష్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి సంస్థ ద్వారా అండర్ గ్రౌండ్ మైన్స్/ ఓపెన్ కాస్ట్ మైన్స్ వస్తే మాకు నిరుద్యోగ సమస్యలు పోతాయని, స్థానికంగా అందరికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశపడినప్పటికీ, వారికి నిరాశే ఎదురైంది. కానీ, కాంట్రాక్టర్లు ఇతర రాష్ట్రాల నుండి కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించు కుంటున్నారు. దీనితో స్థానికులు నష్టపోతున్నారు, తక్షణమే స్థానికులతో భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి సంస్థకు డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ బాంబ్ బ్లాస్ట్ ల వలన ఇల్లులు పగుళ్ళు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉన్నది. పర్యావరణం కాలుష్యం అవడం వలన అక్కడ నివసించే ప్రజలు అనారోగ్యానికి గురి అయి ఆసుపత్రుల పాలు అవుతున్నారు. తక్షణమే ఓసీ బాంబ్ బ్లాస్ట్ లను నిలిపివేసి యంత్రాలతో బొగ్గు తవ్వకాలు చేయాలని, సింగరేణి ఓపెన్ క్యాస్ట్ బ్లాసింగ్ ల వలన ఇండ్లు పగుళ్ళు వచ్చి కూలిపోయే ప్రమాదం ఉండటం, దుమ్ము ధూళి పొల్యూషన్, చుట్టుప్రక్కల చెరువులు ఎండిపోవడం, వ్యవసాయ భూములు బీడు భూములుగా మారడం, రైతులు జీవనోపాధి కోల్పోవడం, పశువులకు నీళ్ళు పశుగ్రాసం దొరకక పోవడం మొదలైన నష్టాలు జరుగుతున్నాయి. ఓసీ లను నిలివేసి భూగర్భ గనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**- కొత్వాల ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం**

**పాల్వంచ టౌన్, మే 31 ప్రభాతవార్త:**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లకు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కమిటీలు విధిగా ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ డివిజన్ కమిటీల సమావేశంలో భాగంగా ఆదివారం 6వ డివిజన్ (ఇందిరా కాలనీ), 46వ డివిజన్ (పాత పాల్వంచ) లలో జరిగిన సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, కాంగ్రెస్ శ్రేణులు ఈ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు.

**- మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం**

పాల్వంచ పట్టణానికి చెందిన నాలుగు సర్వే నెంబర్లు 817, 999, 444, 727 సర్వే నెంబర్లలో క్రమబద్ధీకరణ లేక రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోగా, ఆయన వెంటనే స్పందించి, ఉన్నతాధికారులతో మాట్లాడి సర్వే నెంబర్ల సర్వే ప్రక్రియ మొదలుపెట్టడాన్ని హర్షిస్తూ కొత్వాల ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కొత్వాల స్వగృహంలో మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, సీరపు సుగుణ, మాలంపాటి భవిత, డాక్టర్ బిఎస్ రావు, రైల్వే బోర్డు మెంబెర్ వై. శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నూకల రంగారావు, నరహరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, మహీపతి రామలింగం, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, నరిగె సుజాత, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, ముత్యాల కోటేశ్వరరావు, షేక్ ఖాజామియా, సయ్యద్ వజీర్, పాశం నాసరయ్య, చిన్న పండు, బూసి శ్రీను, మసనం శరత్, ధర్మరాజుల రమేష్, దేశబోయిన వెంకటేశ్వర్లు, బర్ల పాపారావు, మంగ్యా, అగ్నిమండలం భాస్కర్, కరుకుల సతీష్, నిమ్మల పురుషోత్తమ్, గడదాసి వెంకట్, నాగరాజు, బందారి తేజ, బొందిలా బాలు, తిరుమలరావు, అక్కల రాంబాబు, యాటా నాని, ముదిగొండ వెంకన్న, యాకుబ్, అస్మత్ అలీ, యాకుబ్, నజీర్, లక్ష్మణ్, కట్టా శ్రీను, పాశం నర్సింహారావు, చిన్నంశెట్టి హరి, చిన్నంశెట్టి మోహన్, ముత్యాల సతీష్, లోగాని రామారావు, లోగాని రామకృష్ణ, చింతలచెర్వు రమేష్, అజీత్, సైదులు, నాగ, రావూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్: తుమ్మల





**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని, ఆయన చూపిన సేవా స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, సామాజిక బాధ్యతతో కమ్మ మహాజన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరింత మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కాన్సర్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, నేత్ర, స్త్రీరోగ, శిశు, ఈఎన్టీ, యూరాలజీ, న్యూరో తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించారు. అలాగే రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్ రే, మామోగ్రామ్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలకు కాన్సర్ నిర్ధారణ పరీక్షల కోసం అత్యంత విలువైన వాహనాలను, పరికరాలను సంఘం సభ్యులు బత్తినేని ప్రకాష్ సమకూర్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరం విజయవంతం కావడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఖమ్మం శాఖ, కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, వైద్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు అందించిన సహకారం ప్రశంసనీయమని మంత్రి అన్నారు. కార్యక్రమం నిర్వహించిన కమ్మ మహాజన సంఘం ప్రతినిధులను మంత్రి అభినందించగా, శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మేయర్ నీరజ, తుమ్మల యుగంధర్ కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.




## విహెచ్‌కు ఘన సన్మానం

**ఖమ్మం అర్బన్, మే 31(ప్రభాతవార్త):**



మున్నూరు కాపు పెద్దలుమాజీ రాజ్యసభ సభ్యులునూతనంగా రాష్ట్ర బి సి సంఘం గౌరవ సలహాదారులుగా క్యాబినెట్ హోదాలో ఎన్నికయ్యిన వి హెచ్ హనుమంతరావు నేడు ఖమ్మం వచ్చిన సందర్భంగా ఖమ్మం జిల్లా మున్నూరు కాపు నాయకత్వం ఘనమైన సన్మానం చేశారు..వారిని స్వయంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియచేసిన మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శీలంశెట్టి వీరభద్రం, పసుపులేటి దేవేందర్, కోశాధికారి మదూరీ పూర్ణ చందర్ రావు, ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్ధన్, మేకల బిక్షమయ్య, తాళ్లూరి హనుమంతరావు,రాపర్తి శరత్ కుమార్, సంపటి నరసింహరావు, గంగిశెట్టి శ్రీనివాస్, తోట రమేశ్, యర్రా అప్పారావు, కోనేటి నారాయణ మరియు ఆకుతోట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు నాయకత్వాన్ని అభినందించిన వి హెచ్...అందరు ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు.

# పెవిలియన్ గ్రౌండ్లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**ఖమ్మం అర్బన్,మే 31(ప్రభాతవార్త):**
మానవాళి అభివృద్ధికి గొడ్డలి పెట్టు పొగాకు అంటూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్స వం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు ఆదివారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వడ్డె రామనాథం, రాకం శ్యామ్ బాబు మాట్లాడుతూ. పొలవేసికు చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందువల్ల దీనికి పొగాకు అనే పేరు వచ్చిందని దీని ఆకుల నుండి సిగిరేట్లు తయారు చేస్తారని, దీన్ని కొన్ని తరాలు తాంబూలాల్లో కూడా ఉపయోగిస్తున్నారని క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పూర్వీకులు ఎంతగానో అభిమానించే వారని, కానీ అది మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని గ్రహించ లేదన్నారు. ఇప్పుడు ఆ పొగాకు ప్రాణాంతకంగా తయారైందని అన్నారు. పౌర సమాజం పొగాకును వ్యతిరేకిస్తుందని తెలియజేస్తూ ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు 10 అడుగుల బాహుబలి సిగరేట్ ను తయారుచేసి దహనం చేశారు. పొగాకు ద్వారా ఉత్పత్తియ్యే పదార్థాలను వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు యువత నడక సాదకులు, మహిళలు పొగాకును వ్యతిరేకాస్తున్నట్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు ఇకనుంచి మేము మా కుటుంబం సభ్యులు, స్నేహితులు, బంధువులు ఎవరైనా పొగాకు



పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేశారు. ప్రమాణం చేయడమే కాకుండా పొగాకు మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. సగటున దేశంలో కరోనా లాంటి మహమ్మారి వల్ల మరణించింది తక్కువే కానీ, పొగాకు వల్ల అనేక రోగాలు ఎదుర్కొంటు సుమారు 10 లక్షల మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నారని, ప్రభుత్వాలు వెంటనే పొగాకు ఉత్పత్తులు నిషేదించాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సీనియర్ నడక సాదకులు మందా వెంకటేశ్వర్లు, విజయ్, శ్రీనివాస్, నరసింహారావు, మురళి, రిటైర్డ్ ఉపాద్యాయులు తాళ్ళూరి వేణు, వీరబాబు, డాక్టర్ రామకృష్ణ, పాషా, సత్యం, శంకర్, వెంకట్, రమ, రమ శేఖరం, మాధవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భద్రాచలంలో ప్రజావాణి ,గిరిజన దర్బార్

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలం డివిజన్ ప్రజలు, గిరిజనుల సమస్యల పరిష్కార వేదికలైన ప్రజావాణి, గిరిజన దర్బార్ కార్యక్రమాలను సోమవారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు డివిజన్ స్థాయి, ఐటీడీఏ పరిధిలోని అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో ఆదేశించారు. ప్రజలు తమ భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలతో పాటు స్థానిక ఇతర సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయవచ్చని పేర్కొన్నారు. ప్రజా సమస్యల సంబంధిత డివిజన్ స్థాయి అధికారులు ఉదయం 10:30 గంటలకల్లా తప్పనిసరిగా కార్యాలయాలకు చేరుకోవాలని వారు స్పష్టం చేశారు.

## ఘనంగా ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ జన్మదిన వేడుకలు..

### - ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మే 31:**
బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు ,శాసనమండలి సభ్యులు తాతా మధుసూధన్ జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో ఆదివారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ శ్రేణులు, అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో తెలంగాణ భవన్ కిక్కిరిసిపోయింది. ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ విచ్చేసి, భారీ కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజ్ మరియు ఇతర సీనియర్ నాయకులు మాట్లాడుతూ, "తాతా మధుసూధన్ కేవలం పదవులకే పరిమితం కాకుండా, ఎల్లప్పుడూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే నిరాడంబర నాయకుడని కొనియాడారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో ఆయన చేస్తున్న కృషి అనన్యసామాన్యమైనదని ప్రశంసించారు. కేసీఆర్, కేటీఆర్ ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో పార్టీని నడిపిస్తున్నారని తెలిపారు. ఒక సామాన్య నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన క్రమశిక్షణ, నిబద్ధత యువ నాయకులకు ఆదర్శప్రాయం" అని వక్తలు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్, సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, సీనియర్ నాయకులు లాకావత్ గిరి బాబు, బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి బిచ్చాల తిరుమల రావు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, బాషబోయిన వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, వేముల వీరయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, మల్లీదు వెంకటేశ్వర్లు, ఆసిఫ్ పాషా, మంచా నాయక్,



చుంచు విజయ్ కుమార్, చందు షేక్, మట్టా వెంకటేశ్వర్లు, జార్పుల లక్ష్మణ్, కాసాని సైదులు, పవన్, బిళ్ళగిరి ధనుంజయ్, మహ్మద్ రఫీ (రసూల్), బలుసు మురళీకృష్ణ, బాలు నాయక్, గూడ సంజీవ్ రెడ్డి, తాతా రవీందర్, మద్దెల విజయ్, యలమద్ది రవి, బానోత్ రవి, బంక మల్లయ్య, చావా శ్రీనివాస్, లింగనబోయిన సతీష్, చీకటి రాంబాబు, ఆరెంపుల వీరభద్రం, ఇటికల శ్రీనివాస్, వేముల ప్రసాద్, మంకెన రమేష్, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరం పాపారావు, సద్దాం, కొండల్ రావు, కొరివి ధనలక్ష్మి ్ర, ఆసిఫ్, బురాన్, సింగ్, పిడతల రామ్మూర్తి తదితర నాయకులు, మరియు వివిధ మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎఫ్ఎస్ఓ నాగరాజుకు ఘన సన్మానం

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 31;**

మణుగూరు రేంజ్ మనుబోతులపాడు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన నాగరాజు బదిలీపై భద్రాచలం వెళ్లారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా ఉత్తమ సేవలు అందించిన నాగరాజు మణుగూరు నుండి భద్రాచలం బదిలీ అవుతున్న నేపథ్యంలో ఆయనను ఆ శాఖ రేంజర్ ఉపేందర్ ఆధ్వర్యంలో అధికారులు ఆదివారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు ఎక్కడ తన బాధ్యతలు చేపట్టినా తన ఉద్యోగానికి వన్నె తెస్తారని,ఆయన సేవా కాలంలో నిజాయితీ,క్రమశిక్షణ,విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి అటవీ



అభివృద్ధిలో ఉత్తమ అధికారిగా ఉన్నత అధికారుల మరియు ప్రజల మననలు పొందారని వారు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలు పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలి

**- మణుగూరు ఎంపీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సునీల్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 31:**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆదివారం మణుగూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఎంపీహెచ్ సీ )లో వైద్యాధికారి డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత, ప్రజలు పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని



సూచించారు. ఇందులో భాగంగా భాగంగా పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, పొగాకు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**- మణుగూరు డిపో జేఏసీ నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 31:**

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఆదివారం మణుగూరు డిపోలో ఆర్టీసీ కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్‌తో కార్మికులు తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం ఆర్టీసీ కార్మికులు ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్నప్పటికీ, కార్మికుల న్యాయమైన డిమాండ్లు ఇంకా నెరవేరలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని వారు కోరారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు



శుభవార్త అందించి, విలీన ప్రకటన చేయాలని జేఏసీ డిమాండ్ చేశారు . ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కావడం ద్వారా సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు కార్మికులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ ప్రయోజనాలు అందుతాయని వారు అభిప్రాయపడ్డారు.కార్మికుల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో మణుగూరు డిపో జేఏసీ నాయకులు పవన్ కుమార్, మురళి, అశోక్,శ్రావణి సందీప్ వెంకటేశ్వర్లు, పూర్ణ , రాంబాబు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొందిగూడెం క్రికెట్ జట్టుకు ప్రోత్సాహకం

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 31:**

గొందిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసి కొమరం భీమ్ యూత్ క్రికెట్ జట్టుకు ఎలకలగూడెం మాజీ సర్పంచ్ కల్లేటి నరసింహ రావు జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుణ్యానికి వ్యక్తిగత నైపుణ్యానికి దోహదపడతాయని, కొమరం భీమ్ జట్టు అత్యున్నత నైపుణ్యాల తో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుమ్మలచెరువు మాజీ ఎంపీటీసీ బొర్రా శ్రీనుబాబు, తాటి వెంకటలక్ష్మి నాని పాల్గొని క్రీడాకారులకు ఉత్తేజ పూర్వకమైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ వర్షిక సూరిబాబు, క్రీడాకారులు వర్ష శివ, కాటిబోయిన సమ్మయ్య, చిచ్చోడి లక్ష్మణ్,సాయి రాజేష్,శ్రీను,ఆదిత్య,రోహిత్ కోచ్ నాయని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఈవోల బదిలీలు..

**మణుగూరు, ప్రభాతవార్త, మే 31:**

మణుగూరు డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లోని వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవో) సాధారణ బదిలీల్లో భాగంగా ట్రాన్స్ ఫర్ అయినట్లు మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ ) బి. తాతారావు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. పినపాక నుంచి రమేష్ అశ్వాపురం మండలం తుమ్మలచెరువు క్లస్టర్ కు, కరకగూడెం నుంచి ప్రశాంత్ అశ్వాపురం క్లస్టర్ కు,అనంతారం నుంచి అనిల్ కరకగూడెం క్లస్టరుకు,తుమ్మలచెరువు నుంచి సౌమ్య దుమ్ముగూడెం క్లస్టర్ కు, ఆళ్లపల్లి నుంచి విజయవంశీ లక్ష్మీ ్మదేవిపల్లి మండలం బంగారుచలక క్లస్టర్ కు, బోడ విజయ్ మర్కోడు నుంచి చంద్రుగొండ మండలం పోకలగూడెం క్లస్టర్ కు, గుండాల మండలం నుంచి లెనిన్ కుమార్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం వెన్నారం క్లస్టర్ కు, బూర్గంపహాడ్ నుంచి జె వి డి ప్రసాద్ కొత్తగూడెం క్లస్టర్ కు బదిలీ అయినట్లు ఆయన తెలిపారు.

## ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్‌ను కలిసిన జమలయ్య

**అన్నపురెడ్డిపల్లి, మే 31(ప్రభాతవార్త):**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ కు కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల నాయకుడు ఇనపనూరి జమలయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను శ్రద్ధతో నిర్వర్తిస్తూ... సమన్వయంతో ఎస్సీ విభాగ బలోపేతానికి కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు మే 22 న నియమితులైన గద్దల రమేష్ ను వారి స్వగృహంలో జమలయ్య మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసి అభినందనలతో శాలువ కప్పి సత్కరించారు. సంక్షేమ పథకాలను నిరుపేదలకు చేరేలా చైర్మన్ గద్దల రమేష్ చూడాలని జమలయ్య ఆపేక్షి ంచారు.

## మహమ్మద్ జావేద్ సేవలకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళి

**- పార్టీ కష్టకాలంలో అంకితభావంతో పనిచేసిన నాయకుడని కొనియాడిన నేతలు**

**- జావేద్ భాయ్ ఆశయాలను కొనసాగించనున్న షహెలా**



**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త: మే 31:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, టీపీసీసీ సభ్యుడు మహమ్మద్ జావేద్ భాయ్ సేవలను స్మరించుకుంటూ ఆదివారం ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్‌లో ఘన స్మారక సభ నిర్వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన జావేద్ భాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ అగ్రనేతలు నివాళులర్పించారు. ఆయన అకాల మరణం పార్టీకి, ఖమ్మం నగరానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అజహరుద్దీన్, తెలంగాణ



ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జావేద్ భాయ్ పార్టీ పట్ల చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావాన్ని కొనియాడుతూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.ప్రత్యేకంగా మాట్లాడిన మీనాక్షి నటరాజన్, జావేద్ భాయ్ కేవలం ఖమ్మం లేదా తెలంగాణకే పరిమితమైన నాయకుడు కాదని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంస్థాగత కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో కలిసి పనిచేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు.జావేద్ భాయ్ ఆశయాలను ఆయన కుమార్తె షహెలా జావేద్ కొనసాగిస్తానని ముందుకు రావడం శుభపరిణామమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఆమె రాజకీయ ప్రస్థానంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, జావేద్ కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జావేద్ భాయ్ సేవలను స్మరించుకుంటూ భావోద్వేగ నివాళులర్పించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న
# కాంగ్రెస్ ప్రభుత్వం

- రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమం
- అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శ్రీకారం
- జూన్ 2 నుంచి కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు..
- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

ఇల్లందు, మే 31, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఆదివారం ఇల్లందు మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రెండు వివో భవనాల నిర్మాణానికి రూ.20 లక్షలు, రెండు అంగన్వాడీ భవనాల కోసం రూ.30 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితులకు అనుగుణంగా అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల పంపిణీ ప్రారంభమవుతుందని తెలిపారు. అదేవిధంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, మంజూరు ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రతిపక్ష పార్టీల మాదిరిగా మాటలతో కాలయాపన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానం కాదని, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భోళ్ల సూర్యం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈహెచ్ఎస్ పేరుతో జీవితంలో కోత వేయడం సరికాదు

- ఉపాధ్యాయ సంఘ నాయకులు

టేకులపల్లి మే 31 ప్రభాతవార్త:

ఉద్యోగుల ఆరోగ్య భద్రత పథకం (ఈ హెచ్ ఎస్) పేరుతో జీతం లో కోత విధించడం సరికాదు. రాష్ట్రా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత పేరుతో మే నెల జీతం లో 1.5 కొత విధించడం సరికాదు.. భార్య భర్తలు ఉద్యోగులు గా ఉంటే ఒక్కరి జీతం నుంచే 1.5 మినహాయించాల్సింది పోయి ఇద్దరి జీతం లో కోత విధించడం ధారణం. ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలుకు ఎటువంటి విధివిధానాలు ఇవ్వకుండా ఆసుపత్రుల రోగాల జాభిత, లేకుండా ట్రస్ట్ పూర్తి స్థాయిలో ఏర్పడక ముందే జీతం లో కోత విధించారు. ఇది ఆలా ఉంటే రాష్ట్రం లో 2.5 లక్షల దిశిళీ ఉద్యోగ ఉపాధ్యాయులలో రిటైర్డ్ అయినా మరణించిన వారి వివరాలు




సేకరించనేలేదు. అలాటప్పుడు ఈ హెచ్ ఎస్ పేరుతో జీతం లో కోత విధించిందాన్ని తీవ్రంగ ఖండిస్తున్నం. ఈ పొరపాట్లను సరిచేసి సమగ్రమైన విధివిధానం తో ఉద్యోగుల ఆరోగ్య భద్రత పథకం (ఈహెచ్ఎస్) ను పూర్తి ఉచితం గా అమలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమం లో టీఎస్సీపీఈఎస్యు సంఘ బాద్యులు బానోత్ నాగునాయక్, రమణ, బాలాజీ రవి, హతీరాం పాల్గొన్నారు.

# భద్రాచలంలో స్వరాంజలి

- జూన్ 4న ఉభయ రాష్ట్రాల స్థాయి పాటల పోటీలు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో గానగంధర్వులు, దివంగత ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం 80వ జన్మదినాన్ని పురస్కరించుకొని జూన్ 4వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పాటల పోటీలను నిర్వహించనున్నట్లు భద్రాద్రి స్వరాంజలి నిర్వాహకులు, ప్రముఖ గాయకుడు పోకల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీబీ సుబ్రహ్మణ్యం పాటలపై ఉన్న మక్కువతో, ఆయన స్మృత్యర్థం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాటల పోటీల్లో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) నుంచి గాయనీ గాయకులు విశేష ఆసక్తి కనబరుస్తున్నారని, ఇప్పటికే దాదాపు 50 మందికి పైగా గాయనీ గాయకులు తమ పేర్లను నమోదు చేసుకుని పోటీలకు సిద్ధమయ్యారని అన్నారు. ఈ పోటీలకు ముగ్గురు ప్రముఖ సంగీత విద్వాంసులు న్యాయనిర్ణేతలుగా (జడ్జీలుగా) వ్యవహరించి విజేతలను ఎంపిక చేస్తారని, కాగా, పోటీదారులు కేవలం ట్రాక్ మీద మాత్రమే బాలు గారి పాటలను పాడాల్సి ఉంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. జూన్ 4వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ పాటల పోటీలు నిరంతరాయంగా కొనసాగుతాయని, పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలు, పురుషులకు వేర్వేరుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, మరో మూడు కన్సోలేషన్ (ప్రోత్సాహక) బహుమతులను కూడా అందజేయనున్నారని, అనంతరం అదే రోజు రాత్రి 8 గంటలకు జరిగే ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా విజేతలకు క్యాష్ ప్రైజ్ (నగదు) బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేస్తారని వివరించారు. పోటీల అనంతరం రాత్రి 7 గంటల నుండి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సినీ, టీవీ గాయనీ గాయకులతో ఎస్పీ బాలు మధురమైన పాటలతో కూడిన ప్రత్యేక సంగీత విభావరి (మ్యూజికల్ నైట్) కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కావున పట్టణ ఉన్నతాధికారులు, ప్రముఖులు, కళాభిమానులు, మరియు సంగీత ప్రియుల సహాయ సహకారాలతో బాలు జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ వేడుకకు భద్రాచలం పట్టణ ప్రజలు, సంగీతాభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆహ్వానిస్తున్నామని పోకల శ్రీను కోరారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఇచ్చిన హామీని జూన్ 2 నుంచి అమలు చేయాలి

- పి వై ఎల్ నాయకులు నోముల భానుచందర్

**టేకులపల్లి మే 31 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే జూన్ 2 నుంచి ఏర్పాటు చేయాలని ప్రగతిశీల యువజన నాయకులు డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నిరవేర్చకపోవడం శోచనీయమని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జూన్ 2 నుంచి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఏపీపీ కుంటా శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా గత రెండేళ్లకు పైగా సమర్థవంతమైన, పారదర్శకమైన సేవలు అందించిన కుంటా శ్రీనివాస్‌కు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన జగిత్యాల కోర్టుకు బదిలీ అయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి మాట్లాడుతూ.. కుంటా శ్రీనివాస్ ఇక్కడ పనిచేసిన కాలంలో అసాధారణమైన పనితీరును కనబరిచారని కొనియాడారు. క్లిష్టమైన కేసులను సైతం ఎంతో పారదర్శకతతో పని చేస్తూ న్యాయ వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంచారన్నారు. ఆయన వృత్తినిబద్ధత తోటి న్యాయవాదులకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, జాయింట్ సెక్రటరీ తాతా లలిత, లేడీ రిప్రెసెంటేటివ్ ఎం. తరుణి, సీనియర్ న్యాయవాదులు కె. శ్రీమన్నారాయణ, గొడపర్తి నాగరాజు, సి.హెచ్.ఎన్. అంబేద్కర్, పామరాజు తిరుమలరావు, దాట్ల సంధ్య, సౌజన్యతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు జీవితాన్ని అంధకార మయం చేస్తుంది: డాక్టర్ కంచర్ల వెంకటేష్

టేకులపల్లి మే 31 ప్రభాతవార్త:



ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజలు పొగాకు ఉత్పత్తులు వినియోగాన్ని తగ్గించాలని సులానగర్ వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ కంచర్ల వెంకటేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు ఆరోగ్యానికి అత్యంత హానికరమైన వెసన పదార్థమని దీనిలో నికోటిన్ అనే సైనిక పదార్థం వల్ల దీనికి వ్యసన పరులుగా మారుతారని దీనివలన నోటికి క్యాన్సర్ నాలుక క్యాన్సర్ గొంతు క్యాన్సర్ ఊపేదిత్తుల క్యాన్సర్ ఆహారనాళం క్యాన్సర్ పొట్ట క్యాన్సర్ మూత్రాస్య క్యాన్సర్ గుండె జబ్బులు ఊపిరితిత్తులు వ్యాధులు వంటి అనారోగ్య సమస్యలు ప్రధాన కారణమేమి అవుతాయని పొగాకు లు 7000 రకాల రసాయనాలు ఉంటాయని వాటిద వివిధ క్యాన్సర్ రకాలు మానవ శరీరాన్ని అనారోగ్యం బారిన పడి జీవితాన్ని అంధకారాలు పెడుతుందని యువత పొగాకు అలవాట్లు దూరంగా ఉండాలని సూచించారు.

# దమ్మపేటలో ఎంబిబిఎస్ విద్యార్థిని ప్రతిభ




**దమ్మపేట రూరల్ మే 31 ప్రభాతవార్త :**
దమ్మ పేట గ్రామానికి చెందిన కేదాసి కావ్య జహ్నవి ఎంబిబిఎస్ లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. జాహ్నవి జన్మించే నాటికి వారి తల్లిదండ్రులది సాధారణ దిగువ మధ్య తరగతి కుటుంబం.కేదాసి వెంకట సత్యనారాయణ, రాధా దంపతులకు ఇద్దరు కుమార్తెలు. మొదటి సంతానమైన మోనిఅక్షిత ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రస్తుతం ఎమ్మెస్ ఫైనల్ ఇయర్ చేస్తుంది. ఇద్దరు పిల్లలు కూడా చదువుల్లో ముందుండేవారు. పిల్లల పెరుగుదల తో పాటు తండ్రి కె.వి సత్యనారాయణ సమాజంలో ఆర్థికంగా రాజకీయంగా ఒక ఉన్నత స్థానంలో ఉన్నారు. రాజకీయాలలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన మొదటనుంచి తుమ్మల అనుచరుడిగా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు.జాహ్నవి చిన్ననాటి నుంచి చదువులో అత్యున్నత ప్రతిభ కనబరిచింది. జాహ్నవి చదువులో ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు మరింత ప్రోత్సాహం అందించారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు దమ్మపేట సెయింట్ మేరీ స్కూల్లో చదువును అభ్యసించింది.6వ తరగతి నుంచి 10వ తరగతి గంగారం డిఏవి స్కూల్లో పూర్తి చేసింది. ఇంటర్ విజయవాడ చైతన్య కాలేజీలో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. 2021 లో నీట్ పరీక్ష రాసి 2100 సాధించి హైదరాబాదులోని మల్లారెడ్డి కళాశాలలో ఎంబిబిఎస్ ఉచిత సీటును సాధించింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కె.వి సత్యనారాయణ రాధా దంపతులు మాట్లాడుతూ తన ఇద్దరు కుమార్తెలు ఎంబిబిఎస్ పూర్తి చేయడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. సమాజంలో దేవుని తర్వాత దేవునిగా వైద్యులను పూజిస్తారని అటువంటి గౌరవమైన వృత్తిలో తన బిడ్డలు ఉండటాన్ని మాటలలో చెప్పలేని సంతోషాన్ని కలిగించిందన్నారు. వైద్యులుగా స్థిరపడి వైద్యరంగంలో తన బిడ్డలు ఇద్దరు గుర్తింపును సంపాదించాలని ఆకాంక్షించారు. జాహ్నవి మాట్లాడుతూ తన అక్క తనకు ఆదర్శమని, తర్వాత లక్ష్యం పీజీలో సీటు సంపాదించడం అని అన్నారు.తన తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తానని తెలిపారు.

**మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె అభినందనలు**

ఎంబిబిఎస్ లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన కావ్య జహ్నవి ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, తెలంగాణ రాష్ట్ర ఆయిలుఫామ్ అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు దొడ్డ ప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, ఎర్ర వసంతం, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు చినశెట్టి చిట్టిబాబు, పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు తదితరులు జాహ్నవి కి శుభాకాంక్షలు తెలియజేశారు. పీజీ పూర్తి చేసి వైద్యరంగంలో పేదలకు మరింత సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## వైభవంగా శ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవం



**దమ్మపేట, మే 31 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.



ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ఆలయం మొత్తం గోవింద నామస్మరణలతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కళ్యాణ మహోత్సవాన్ని రామకృష్ణ చార్యులు, అఖిల్ కుమారాచార్యులు, రాఘవాచార్యులు, రంగరాజ మన్నార్, వాసు తదితరులు వేద మంత్రోచ్ఛారణల నడుమ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక, పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ మహోత్సవంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు ఎంతో భక్తి భావంతో స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పైడి వెంకటేశ్వరరావు, అత్తులూరి వెంకట రామారావు, కక్కిరాల అబ్బుస్, కిషోర్, సబ్బిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మెచ్చా, తాటి




**అశ్వారావుపేట రూరల్, మే 31 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట పట్టణంలో శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 20262028 ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కంచర్ల భాస్కరరావుకి, కార్యదర్శి తడికమళ్ళ చంద్రశేఖర్‌కి, కోశాధికారి ఉప్పల పవన్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల భాస్కర్ రావుని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ద్వారాక తిరుమల దేవస్థానం బోర్డు సభ్యులు గడ్డమణుగు రవి కుమార్, మాజీ జడ్పీటీసీ అంకత మల్లికార్జునరావు, సంకా ప్రసాద్, సుంకవల్లి వీరభధరావు, పుల్లయ్య, కాసాని చంద్రమోహన్, మొటూరి మోహన్, పేట ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇందిరమ్మ ఇళ్ళ ప్రారంభోత్సవ వారోత్సవాలు

**అశ్వారావుపేట రూరల్, మే 31, ప్రభాతవార్త:**
అశ్వారావుపేట నియోజకవర్గంలో నేటి జూన్ 1 నుండి ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ వారోత్సవాలు నిర్వహించనున్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారోత్సవాలను సంబరాల నడుమ నిర్వహించేందుకు కార్యక్రమాలను దిశా నిర్దేశం చేస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సుమారు 4500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతున్న నియోజకవర్గంగా అశ్వారావుపేట ప్రత్యేక గుర్తింపు పొందింది. పేదలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ గృహ నిర్మాణ కార్యక్రమం వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలను నింపుతోంది. ఈ సందర్భంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశకార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడనున్నాయి. లబ్ధిదారుల ఆనందోత్సాహాల మధ్య, ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో నూతన గృహాలలో కుటుంబాలు అడుగుపెట్టనున్నాయి.



# అశ్వారావుపేట వార్త



## గ్రామ దీపికలకు భోజన సదుపాయం



**దమ్మపేట రూరల్ మే 31 ప్రభాతవార్త**
:తమ సమస్యలు పరిష్కరించాలని గత పది రోజులుగా దీక్ష చేస్తున్న గ్రామదీపికలకు దమ్మపేట గాయత్రి హాస్పిటల్ యాజమాన్యం ఆదివారం భోజన సదుపాయం ఏర్పాటు చేసింది. భోజనం సదుపాయం ఏర్పాటు చేసినందుకుగాను గాయత్రి హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామ దీపికలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గాయత్రి హాస్పిటల్ డాక్టర్ మోనిక, డాక్టర్ సాయి కృష్ణ, హాస్పిటల్ యాజమాన్యం, అజీమ్, విజయ్, రఫీ మధు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థానంపై పోలీసులు దాడి

**దమ్మపేట రూరల్ మే 31 ప్రభాతవార్త**
:మండల పరిధిలోని రంగువారి గూడెం గ్రామ శివారులో గల పామాయిల్ తోటలో కొంతమంది వ్యక్తులు పేకాడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడి చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన ఆరుగురు పరారీలో ఉన్నారని ఘటనా స్థలంలో రూ :4310/ పేక ముక్కలు 52 ఐదు ద్విచక్ర వాహనాలు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజేష్ కుమార్ తెలిపారు.

## ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో సీటు సాధించిన రిషి

**దమ్మపేట రూరల్ మే 31 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మల్కారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 559 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానం, మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన తోట లక్ష్మి రిషి ట్రిబుల్ ఐటీ లో ప్రతిభ చాటి సీటు సాధించాడు. ఈ సందర్భంగా ఎంఈఓ జగపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ .మారెమ్మ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అభినందించారు.

## కోఆప్షన్ సభ్యునిగా డాక్టర్ ఎండి గౌస్ అభినందించి సత్కరించిన పలువురు



**అశ్వారావుపేట అర్బన్, మే 31 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యునిగా డాక్టర్ ఎండి. గౌస్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆయనకు పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ సాంస్కృతిక విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మృత్యుంజా గాయకులు, జంగారెడ్డిగూడెం మండలం వేగవరం సర్పంచ్ శిరీష, జీనుగుమిల్లి ఎంపిటీసీ సభ్యులు ఎంపిపీ కలిసి గౌస్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గౌస్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎస్కె కాజా, తురప్, నిరా మొహిద్దీన్, ఎస్కె యాకూబ్, ఎస్కె కరీం, ఎస్.కె మొహలాల్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, అనూష, సబిత తదితరులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉన్నత చదువు ద్వారానే గుర్తింపు గౌరవం లభిస్తాయి

**తల్లిదండ్రులు గర్వపడే విధంగా రాణించాలి**

**కే.ఎస్.పి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకట నారాయణ**

**అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం**

వైరా టౌన్ మే 31 (ప్రభాతవార్త)

ఉన్నత చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని, జన్మనిచ్చిన తల్లిదండ్రులు పుట్టిన ఊరు గర్వపడే విధంగా జీవితంలో రాణించాలని కె.ఎస్.పి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకట నారాయణ అన్నారు. ఆదివారం వైరా పట్టణంలో



కుమ్మర శాలివాహన ప్రజాపతి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుమ్మడిదల వెంకట నారాయణ అధ్యక్షతన 202526 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులను విద్యార్థులను ఘనంగా సత్కరించారు. శాలువాతో సన్మానించి, షీల్డ్ బహుకరించారు. కొంత నగదు బహుమతి కూడా అందించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదని, అవరోధాలను అధిగమిస్తూ శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని తెలిపారు. ఇష్టపడి శ్రద్ధగా చదువుకొని తలరాతను మార్చుకోవాలని తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పుట్టిన ఊరు గర్వపడే విధంగా జీవితంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మల్లెల వెంకటనారాయణ, కెఎస్.పి అశ్వారావుపేట ఇంచార్జ్ దరిపెల్లి వెంకటనారాయణ, సత్తుపల్లి ఇంచార్జ్ పాటిబండ్ల రామకృష్ణ, కె.ఎస్.పి నాయకులు కొలిచలం బ్రహ్మయ్య, కొలిచలం గీత, మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, ఇలాసాగరం నరేష్, ఎల్ఐసి వెంకటేశ్వరరావు, దరిపెల్లి శ్రీను, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి నవీన్, ఇనగంటి ప్రసాద్, దండు కృష్ణ, పొనుగోటి లక్ష్మణ్, విలాసాగరం వెంకటేశ్వరరావు, శాదరాసిపల్లి జానీబాబు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## వరవకుంట చెరువులో మట్టి తవ్వకాలు

**అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో తరలింపు**



**పట్టించుకోని ఇరిగేషన్ శాకా**

కారేపల్లి మే 31ప్రభాతవార్త

సింగరేణి మండలం మాణిక్యారం గ్రామపంచాయతీ పరిధిలో వరవకుంట చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా మట్టి తవ్వకాలు జరుగుతున్న ఇరిగేషన్ శాఖ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండల పరిధిలోనీ మాణిక్యారం గ్రామ సమీపంలోని వరవకుంట చెరువులో ఆదివారం సెలవు రోజును అవకాశంగా తీసుకొని మట్టి మాఫియా యథేచ్ఛగా తవ్వకాలు చేపట్టారుఅధికారులు సెలవు దినం కావడంతో విధులకు దూరంగా ఉంటారని భావించిన సదరు వ్యక్తులు, చెరువులో జేసీబీతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలిస్తున్నారు. ప్రజల అవసరాల కోసం ఉన్న చెరువును కొందరు అక్రమార్కులు ఆదాయ వనరుగా మార్చుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.చెరువులో నుంచి తవ్విన మట్టిని ట్రాక్టర్ లోడుకు రూ400 నుంచి రూ.700 వరకు విక్రయిస్తూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. రోజూ వందలాది క్యూబిక్ అడుగుల మట్టి తరలిపోతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.వర్షపు నీటి నిల్వకు కీలకమైన వరవకుంట చెరువు ప్రస్తుతం అక్రమ తవ్వకాలతో రూపురేఖలు కోల్పోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. చెరువు అడుగుభాగాన్ని విచక్షణారహితంగా తవ్వేయడంతో చెరువు కట్ట మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. అలుగు సమీపంలో చెరువు కట్ట ప్రక్కన మట్టి తోలకాలు కొనసాగిస్తే కుంట నీరు ఉండడం కష్టతరంగా మారుతుంది. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత త్రాగునీటి బోర్ ప్రారంభం

వైరా టౌన్ మే 31 (ప్రభాతవార్త)



వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులు, రైతు కూలీలు మరియు గ్రామీణ ప్రజల త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పుణ్యపురం గ్రామ పరిధిలో ఉచిత త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేశారు.ఈ బోర్ ద్వారా పుణ్యపురం, ముద్దునూరు, కేశవాపురం తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లోని పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు మరియు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.ఈ త్రాగునీటి బోర్‌ను వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టినరోజుల పేరుతో అనేక మంది అనవసర ఖర్చులు చేస్తుంటారని, అయితే డాక్టర్ కాపా చంద్రకళ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా త్రాగునీటి బోర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, ప్రజా ప్రతినిధులు మరియు సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు శ్రీమతి మరియమ్మ కృష్ణ, నాగేశ్వరరావు, మచ్చా బుజ్జి, మట్టూరు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ లగడపాటి ప్రభాకరరావు, ఉంద్రు శ్యాంబాబు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, రామకృష్ణ, పుల్లారావు లగడపాటి శ్రీచరిత తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ సత్కరించిన వైస్ చైర్మన్ కట్ల సంతోష్

వైరా టౌన్ మే 31 (ప్రభాతవార్త)



మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ జన్మ దినం సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్ల గంగారావు, వార్డు కౌన్సిలర్లు మాదినేని సునీత, ఉంద్రు వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు, ఉంద్రు శ్యాంబాబు, లైన్స్ క్లబ్ సభ్యులు సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సేవ దృక్పథంలో గ్రామ ఉద్యోగ సంఘం

కారేపల్లి మే 31 ప్రభాతవార్త



సింగరేణి మండలం, గుంపెళ్ల గూడెం గ్రామంలో సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్న గుంపెళ్ల గూడెం గ్రామ ఉద్యోగ సంఘం మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న క్రమంలో ఇటీవల గుంపెళ్ల గూడెం గ్రామానికి చెందిన కున్సోత్ సీతారాములు (చినుకు) బైక్ ప్రమాదంలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబ పరిస్థితిని గుర్తించిన ఉద్యోగ సంఘం సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.అదేవిధంగా గ్రామానికి చెందిన ఎర్రబెల్లి ప్రభాకర్ తల్లి అనారోగ్యంతో మరణించగా, ఆ కుటుంబాన్ని కూడా ఉద్యోగ సంఘం సభ్యులు పరామర్శించి, 50 కిలోల బియ్యాన్ని అందజేసి ఆర్థికంగా, మానసికంగా ధైర్యం చెప్పారు. కష్టకాలంలో ఆదుకోవడం ద్వారా గ్రామంలో మానవ సంబంధాల విలువను చాటిచెప్పారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం అధ్యక్షుడు బానోత్ వీరన్న మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవసరమైన కుటుంబాలకు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో , ప్రధాన కార్యదర్శి గుగులోత్ శంకర్, సభ్యులు బానోత్ రాంబాబు, భూక్యా వీరన్న (ఆర్మీ), బానోత్ రాంబాబు తదితరులు పాల్గొని బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కెప్టెన్ బంజర లో ఈర్ల హనుమంతు మృతి నివాళులర్పించిన సర్పంచ్ అచ్చమ్మ

కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో ఈర్ల హనుమంతు అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో సర్పంచ్ ఆరెం అచ్చమ్మ వారి పార్థివ దేహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈర్ల హనుమంతు మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అదే విధంగా కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పవన్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్ కె.ఖాసీం తదితరులు పాల్గొని సంతాపాన్ని తెలియ జేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

కారేపల్లి మే 31 ప్రభాతవార్త

సుమన్ ఐ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారేపల్లి పరిసర ప్రాంత ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు చేసి,మందులతో పాటు కళ్ళజోడును సైతం అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్,రాజేష్, వెంకటరెడ్డి,ఉప సర్పంచ్, ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి, వార్డు మెంబర్లు మేకల కుమార్,రావుల రాజశేఖర్, అంజయ్య,సర్దార్,యాకుబ్ అలీ..వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోరాట పటిమకు ప్రతీకగా చాకలి ఐలమ్మ...

**- కందుకూరులో ఘనంగా విగ్రహావిష్కరణ..**

**- నేటి తరానికి ఆమె స్ఫూర్తి ఆదర్శం...**



**సత్తుపల్లి మే 31 ప్రభాతవార్త:**

నిజాం నిరంకుశ పాలనకు, దోపిడీ భూస్వామ్య వ్యవస్థకు ఎదురు నిలిచి అణగారిన వర్గాల ఆత్మగౌరవ జెండాను ఎగురవేసిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు అన్నారు. ఆమె సేవలను స్మరించుకుంటూ కందుకూరు లో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆదివారం ఘనంగా ఆవిష్కరించినివాళులర్పించారు. చాకలి ఐలమ్మ వారసురాలు శ్రీమతి శ్వేత సంపత్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోయిందన్నారు. పీడిత ప్రజల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు సామాజిక, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. తెలంగాణ రైతాంగ ఉద్యమంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్రను కొనియాడుతూ, ఆమె ఆశయాలను కొనసాగించడం ద్వారా నిజమైన నివాళి అర్పించినవారమవుతామని అన్నారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలనిపిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# అంత్యపుష్కరాలను ఏటీఎంగా మార్చుకున్న దుద్దిళ్ల కుటుంబం

**పుష్కర ఏర్పాట్లకు కేటాయించిన రూ.30కోట్లను మింగేసిండ్లు**

**కాళేశ్వర ఆలయ ప్రతిష్టను దిగజార్చుతున్న దుద్దిళ్ల దంపతులు**

**40లక్షల భక్తుల అంచనాతో చిరువ్యాపారులకు నష్టం చేస్తుండ్లు**

**గోదావరి పుష్కరాల్లోనైనా దోపిడి లేకుండా ఈ ప్రాంత ప్రతిష్ట పెంచాలే**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త**

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నమని చెప్పుకునే సరస్వతీ అంత్య పుష్కరాలు దుద్దిళ్ల కుటుంబానికి ఏటీఎంగా ఉపయోగపడుతున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మహదేవ్ పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వర క్షేత్రంలో నిర్వహించిన ఆది పుష్కరాల్లో ఏ దోరణి అవలంబించారో అదే దోరణి అంత్యపుష్కరాల్లో అవలంబించారని అన్నారు. ఆది పుష్కరాల్లో ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఖర్చు చేసిన దానిని ఆర్టీఐ ద్వారా ఎంత ఖర్చు చేసిండ్లు దేనికి ఖర్చు చేసిండ్లని అడిగితే కనీసం లెక్కలు చూపించడం లేదని, దేవాదాయ శాఖ ఎంత డబ్బు వెచ్చిందని అడిగితే చూపించకుండా సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ఉన్నాయని వివరాలు చెప్పకూడదంటున్నారన్నారు. ఆలయ ఆస్తులు ఎన్ని ఉన్నయి డబ్బులు ఎంత ఉందన్నది చెప్పకూడదని సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌లో ఉంది కానీ చేసిన ఖర్చు చెప్పకూడదని ఎక్కడ లేదన్నారు. ఆడిట్ లేని డబ్బును ఎక్కువగా నొక్కేయవచ్చన్నదే వారి ఆలోచన అని ఆయన అన్నారు. ఈనాడు మంత్రి సతీమణి శైలజారామయ్యర్ దేవాదాయ శాఖ కమీషనర్‌గా ఉండి ఇక్కడ డబ్బు ఏవిధంగా నొక్కేయాలనే ఆలోచనలో ఉన్నట్లుగా కనబడుతుందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాటు అధిక మాసం కావడంతో హిందువులు ఈ మాసంలో పూజలు పుణ్యస్నానాలు చేయరని వారికి తెలుసునని, అయినా రూ.30కోట్లు వెచ్చించి వాటిని పూర్తిగా మింగేసినట్లుగా తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ వేసిన టెంట్లు షామియానాలు ఎండోమెంట్ నుంచే పెడుతారని, వాటికి అడిట్ ఉండదని అడిగినా చెప్పరన్నారు. అంత్యపుష్కరాలకు 40లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశారని, గొప్పగా ప్రచారం చేయడంతో చిరు వ్యాపారులు పుష్కరాల్లో ఏదో కొంత ఆదాయం పొందవచ్చని పెద్ద ఎత్తున సామగ్రిని తెచ్చి పెట్టుకున్నారని, కానీ ఇప్పటి వరకు భక్తులు రాక ఐదుశాతం కూడా వ్యాపారం జరుగలేదని తలలు పట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఎవరు కూడా ఆర్థికంగా బలపడకుండా ఆర్థికంగా క్షీ ణించిపోయే పనులు చేస్తున్నారని ఆయన ఆసహనం వ్యక్తం చేశారు. అంత్య పుష్కరాల్లో విఐపీలకు కల్పించిన సౌకర్యాలు సామాన్యులకు కల్పించలేదని, తెప్పోత్సవం, హారతీ కార్యక్రమాలు చేస్తున్నారని, అయితే ఎవరైనా విఐపీ వస్తున్నారంటే సామాన్యులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వీఐపీలపై చూపించిన శ్రద్ద సామన్యులకు చూపించకపోవడం వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, మొదటి రోజే మంథని బస్టాండ్‌లో హైదరాబాద్‌నుంచి వచ్చిన భక్తులకు బస్‌సౌకర్యాలు లేక ఇబ్బంది పడ్డారని ఆయన గుర్తు చేశారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నోట్లు దండుకోవడానికే కార్యక్రమాలు చేస్తున్నారని, సాయంత్రం వేళలో లైటింగ్ పెట్టి షోపుటప్‌లు చేస్తున్నారని, ఇప్పటి వరకు సరస్వతీ అమ్మవారిపై మండపం పూర్తి చేయలేదని, రోడ్లు పనులు కాలేదన్నారు. బార్యాభర్తలు కాళేశ్వరంను ఏటీఎంలా మార్చుకునివేల కోట్లు ఇక్కడే సంపాదించుకుంటున్నారని, ఓట్లు వస్తే నోట్ల సంచుల కోసం అనేక రకాల దోపిడీలు చేస్తున్నారని ఆరోపించారు. ఆఖరుకు దేవుడి వద్ద కూడా దోచుకుంటూ కాళేశ్వరం ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే వాళ్లు ఇన్‌ఫర్మేషన్ ఎందుకు ఇస్తలేదని, తాను స్వయంగా ఆర్టీఐ పెట్టిన జవాబు ఇవ్వడం లేదన్నారు. అయితే వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు రాబోతున్నయని అప్పటికైనా దుద్దిళ్ల దంపతులు దోపిడి ఆపాలని, ప్రజల కోసం ఈ ప్రాంత ప్రతిష్ట, కాళేశ్వర ఆలయ ప్రసిద్ది పెంచడానికి పని చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మట్టిలో పుట్టి ఈ ప్రాంతంతో సంబంధం ఉంది కనుకనే ఈ ప్రాంతం, ఇక్కడ ఆలయాలు బాగుండాలని అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో ఉన్నామని అన్నారు.

# సత్తుపల్లి ఎఫ్ డి ఓ, రేంజర్ బదలి...

**సత్తుపల్లి మే 31 ప్రభాతవార్త:**





అటవీ శాఖలో మూడేళ్లు పైగా ఒకే చోట నిధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం జనరల్ బదిలీల్లో భాగంగా హైదరాబాద్ పిసిసిఎఫ్, వరంగల్ సిసిఎఫ్ లు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సత్తుపల్లి ఫారెస్ట్ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నా వి మంజులను ఫారెస్ట్ అకాడమీ దూలపల్లి హైదరాబాద్కు బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. సత్తుపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న పి స్నేహలత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూల బయ్యారం రేంజ్ కు బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. వీరితోపాటు ఫారెస్టర్ నరసింహ డిఆర్ఓ పిచ్చేశ్వరరావు, లతోపాటు పలువురు ఎఫ్ బి ఓ లను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఆదివారం బదిలీ అయిన పై అధికారులు రిలీవ్ అయ్యారు. చంద్రుగొండ రేంజ్ ఆఫీసులో పనిచేస్తున్న సిహెచ్ ఎల్లయ్యను సత్తుపల్లి రేంజర్ గా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చారు. బదిలీ పై వెళ్తున్న ఎఫ్ డి ఓ వి మంజుల, రేంజ్ అధికారి పి స్నేహలతలను, పలువురు సిబ్బందిని కార్యాలయంలో తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

# కాళేశ్వరంలో జెన్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్ ప్రత్యేక పూజలు

**సరస్వతి ఘాట్‌లో పుష్కర స్నానం**

**ముక్తీశ్వర స్వామికి మహాభిషేకం**

**మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త**



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా తెలంగాణ జెన్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్ కాళేశ్వర క్షేత్రాన్ని సందర్శించారు. ఆదివారం ఆయన కాళేశ్వరంలోని సరస్వతి ఘాట్ వద్ద శాస్త్రోక్తంగా పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం దక్షి ణ గంగగా పిలవబడే గోదావరి నది తీరాన వెలిసిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జెన్‌కో సీఎండీకి కాళేశ్వరం దేవస్థానం ఈఓ ఎస్. మహేష్ ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో కృష్ణ భాస్కర్ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ శుభానంద దేవి (పార్వతి అమ్మవారు) ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక అర్చనలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఆలయ ఈఓ ఎస్. మహేష్‌తో పాటు దేవస్థాన చైర్మన్ మోహన్ శర్మ, ఆలయ ధర్మకర్తలు, ప్రధాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలపై వివక్ష చూపితే చట్టపరమైన చర్యలు తప్పవు

**మహాదేవపూర్ గిర్దవార్ జగన్ మోహన్ రెడ్డి**

**కిష్టరావుపేటలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం**

**మహాదేవపూర్, మే 31, ప్రభాతవార్త**



గ్రామ ప్రజలందరూ సమానత్వంతో మెలిగినప్పుడే ఆదర్శ గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని మహాదేవపూర్ గిర్దవార్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10:00 గంటలకు కిష్టరావుపేట గ్రామములో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ...సమాజంలో ఇంకా అక్కడక్కడా కొనసాగుతున్న సామాజిక రుగ్మతలపై ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. గ్రామములో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రజలపై ఏదేని అంటరానితనం గాని, అస్పృశ్యత గాని, లేదా మరే రకమైన వివక్షత గాని ఉంటే వాటిని వెంటనే అరికట్టాలని సూచించారు. ఇటువంటి వివక్షతలపై గ్రామంలో బహిరంగంగా చర్చించి, వాటి నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి వివక్షకు పాల్పడే వారిపై ఎలాంటి చట్ట పరమైన చర్యలు తీసుకుంటారో ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వివరించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పాలనా అధికారి, కిష్టరావుపేట సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివిధ ప్రజాప్రతినిధులు మరియు కిష్టారావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాలేరులో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక వైభవం

**కూసుమంచి,మే31 (ప్రభాతవార్త ):**

పాలేరు అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిసింది. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ పర్యవేక్షణలో ఈనెల 24వ తేదీతో ప్రారంభమైన పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో ప్రతిరోజు ప్రత్యేక మత గురువులచే స్వస్థత ప్రార్ధనలు , ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములయ్యారు. తొలి రోజు 24వ తేదీన ఖమ్మం మేత్రాసనం కోశాధికారి ఫాదర్ సురేపల్లి ఐజక్ ఉత్సవాలను ప్రారంభించగా బిషప్ సెక్రటరీ



ఫాదర్ విజయ్ కుమార్, ఫాదర్ కొమ్ము ఆంటోనీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మత గురువులు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రసంగాలు భక్తులను మంత్రముగ్ధులు చేశాయి. ముగింపు వేడుకలలో శనివారం ఉమ్మడి జిల్లా మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక దైవ సందేశం అందరినీ ఆధ్యాత్మిక భక్తి సాగరంలో ఓలలాడించింది.



మరియతల్లి తేరుప్రదక్షిణ లో వేలాది మంది భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొనడం , 76 అడుగుల దైవమాత మేరీమాత స్వరూపాన్ని తిలకించి ప్రత్యేక ప్రార్ధనలు చేయడం భక్తుల మదిలో చెరగని ముద్ర వేసింది. ప్రతిరోజు గాయక బృందాలు ఆలపించిన గేయాలాపనలు, సాంస్క ృతిక కార్యక్రమాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి.




## కేంద్ర ప్రభుత్వ పథకాల పై విస్తృతంగా ప్రచారం చేయాలి



**నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:**

కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. దేశాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేయాలని ఆయన చెప్పారు. ఓటర్ల సవరణ పై బిజెపి శ్రేణులు ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఆదివారం నేలకొండపల్లి నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి పార్టీ నాయకులతో కలిసి ఆయ నవీక్షించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు.మన్ కి బాత్ కార్యక్రమం లోని ప్రధాన అంశాల ను క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు కేంద్రం అందించే నిధుల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా సొసైటీలలో ప్రభుత్వం సిద్ధంగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యక్షుడు పురాణం దివాకర్, నాయకులు కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్, తొగాటి నాగచారీ, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానం..: పొంగులేటి

**కూసుమంచి, మే31(ప్రభాతవార్త ) :**

మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ,అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల 30 లక్షల 50 వేల వ్యయంతో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం



రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్లు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని, అయితే ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తోందన్నారు.ప్రతి మతం యొక్క ఆత్మగౌరవం, సంస్క ృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల సమ్మక్క సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. గోదావరి



పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 350 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.గోదావరి పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం ఆలయ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ కోసం ఇప్పటికే 68 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి ప్రాంతాలు అన్ని దేవాలయాలు అభివృద్ధికి మొత్తం వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే గణపేశ్వరాలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి కూడా ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గణపేశ్వరాలయం ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక క్షేత్రమని అన్నారు. 3 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో రహదారులు, విద్య, దేవాలయాలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల




సమ్మక్కసారలమ్మ జాతర అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే విజయవంతంగా పూర్తి చేసినట్లుగానే, గణపేశ్వరాలయం అభివృద్ధి పనులను కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, డీఈ, ఏఈలు, డీపీఓ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, అర్చకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ కు వానరం మృతి

**నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:**

మంగాపురంతండాలో ఆదివారం వడదెబ్బకు గురై వానరం మృతి చెందింది. గ్రామం లోని ప్రధాన సెంటర్ నందు ఎండ వేడిమికి గురై వానరం గ్రామస్తులు చూస్తుండగానే కుప్పకూలింది. గత కొంత కాలం నుంచి గ్రామం లోని రామాలయం దగ్గర వానరం నిత్యం సంచరిస్తోంది. రామాలయం వద్ద ఎండ దెబ్బకు మృతి చెందటంతో గ్రామస్తులు వానరంకు కుంకుమ్మ చల్లి, డప్పు వాయిద్యాలతో అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గ్రామ పెద్దలు కోటేశ్వరరావు, నాగరాజు, తేజావత్ శంకర్, బి.వెంకటేశ్వర్లు, తేజావత్ మల్లిఖార్జున్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశ్వీరదించిన రాయల

**నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:**



కొరట్లగూడెం గ్రామంకు చెందిన బచ్చల కూరి నాగేశ్వర రావు, సునీత దంపతుల కుమారుడు, కుమార్తె కార్తీక్, కార్తీకల పుష్పాలంకరణ, పంచెకట్టు కార్యక్రమంకు ఆదివారం హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు చిన్నారులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి మాటలు హాస్యాస్పదం...

**బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి కూసుమంచి, మే 31 (ప్రభాతవార్త ) :**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శివాలయ అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి నాయకులు విమర్శించారు. కూసుమంచి మండల కేంద్రంలో శివాలయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక రాజకీయ పార్టీ అంటూ భారతీయ జనతా పార్టీ పేరు ప్రస్తావించకుండా ఒక పార్టీ దేవుళ్ళు, మతాలు పేరిట రాజకీయం చేస్తుంది అనడం వారి వారి రాజకీయ పరిపక్వతకు నిదర్శనం అన్నారు.



స్వయంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లిం పార్టీ అని ముస్లిం అంటే కాంగ్రెస్ పార్టీ అని పలికిన సందర్భాలు ఉన్నాయి. ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒకానొక సందర్భంగా ఇదే విషయం పైన స్పష్టంగా కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లిం పార్టీ అని ప్రకటించారు. ఐనప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఒక మతసామరస్య పార్టీ అని తమ పార్టీ అన్ని మతాలను గౌరవం ఇస్తున్నది అని చెప్పడం వారి అవివేకం కు నిదర్శనం. ఇప్పటికైనా మంత్రి పొంగులేటి తమ మాటలను వెనక్కి తీసుకోవాలని కోరారు. లేనియెడల హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంద నవ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి అజయ్ తండాలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

**నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:**

స్వర్గీయ పోలీస్ కానిస్టేబుల్ బాణోత్ ప్రసాద్ జ్ఞాపకార్ధం జూన్ 3వ తేదీ నుంచి అజయ్ తండా గ్రామం నందు జిల్లా స్థాయి. క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు అజయ్ తండా యూత్ కమిటీ ప్రతినిధులు తెలిపారు. . ఈ పోటీలలో విజేతలకు షీల్డ్, నగదు బహుమతులను అందించనున్నట్లు చెప్పారు ఈ క్రికెట్ టోర్నమెంట్ కి ఏర్పాట్లు చేసినట్లు ,ఆసక్తి గల క్రికెట్ క్రీడాకారులు పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పేదవాడి స్వప్నం సాకారమవుతున్న వేళ...

- అలసిన పేదల జీవితాలకు ఆసరా
- బక్కచిక్కిన బ్రతుకులకు భరోసా
- నిరుపేదల కు ఆశాదీపం ఇందిరమ్మ ఇళ్లు
- ఎగరనున్న నిరుపేదల ఆత్మగౌరవ పతాక
- నేడు సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు





**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 31;** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం తో ఒక స్వప్నం లా మిగిలిన పేదవాడి సొంతింటి కల నెరవేరబోతుంది.అనాది గా వస్తున్న ముచ్చట కూడు గూడు.ఈ రెండు ఉంటే మనిషికి దక్కే ప్రశాంతత అంతా ఇంతా కాదు.ఉండటానికి నీడ కోసం గూడు,తినటానికి పట్టెడు బువ్వ,ఈ రెండింటి కోసం పేదప్రజలు పడే బాధలు వర్ణనాతీతం.పేద,మధ్యతరగతి కి చెందిన కుటుంబాలు పొద్దస్తమానం కూలికి వెళ్ళి పనిచేస్తే ఇంటిల్లిపాది బ్రతకటానికి సరిపడా పట్టెడు బువ్వ సంపాదించుకోవచ్చు,కానీ ఆర్థిక వనరులు లేక నిలువ నీడ కోసం వారు పడే తిప్పలు అంతా ఇంతా కాదు.ఇళ్లు కట్టుకోవాలని తపన పడే ప్రతి పేద కుటుంబానికి ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆర్థికంగా అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపింది.ఎన్నాళ్ల నుండో ఎదురు చూస్తున్న వారి కన్నుల్లో ఆనందాన్ని నింపింది.ఇన్నాళ్లు అద్దె ఇళ్లలో,ఎండకు వానకు తడుస్తూ గుడిసె లలో నివాసం గడిపిన ఆ నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఆశాదీపమై వారి జీవితాల్లో వెలుగులు నింపింది.నేడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహ ప్రవేశాలతో లబ్ధిదారులు ఆత్మ గౌరవంతో తమ సొంతింటిలో గృహ ప్రవేశం చేయబోతున్నారు.రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో పినపాక నియోజక వర్గానికి మొదటి విడతలో ప్రభుత్వ వాటాగా 3500,సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా 1000 ఇందిరమ్మ ఇల్లులు మంజూరు అయినవి.వీటిలో అశ్వాపురం మండలానికి 817 ఇళ్ల లను మంజూరు చేశారు.ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు,అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణలో గ్రామాలలో అర్హులైన పేదలను గుర్తించి వారిని ఎంపిక చేశారు.సొంత ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు,శిథిలావస్థలో ఉన్న ఇంటిలో నివాసం ఉంటున్న కుటుంబాలకు ఈ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు.మంజూరైన 817 ఇందిరమ్మ ఇళ్లలో 147 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోగా,437 ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరుకున్నవి.

### - నేడు సామూహిక గృహ ప్రవేశాలు

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నేడు మండలంలోని గ్రామ పంచాయతీ లలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ నూతన గృహాలలో గృహ ప్రవేశం చేయబోతున్నారు.తమ సొంతింటి కల నెరవేరటంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.ఏళ్ల తరబడి నిలువ నీడ లేక అద్దె ఇళ్లలో,శిథిలావస్థ లలో ఉన్న ఇళ్లలో నివసిస్తూ ఎండా,వానలతో జీవన పోరాటం చేసి అలసి పోయిన పేద కుటుంబాలు నేడు ఆత్మ గౌరవంతో తమ సొంతింటిలో అడుగు పెట్టబోతున్నారు.తమ నూతన గృహాలలో కుటుంబ సమేతంగా,బంధువులను పిలుచుకొని ఉత్సవాలు నిర్వహించుకోబోతుండటంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమాలకు స్థానిక సర్పంచ్ లు,ప్రజా ప్రతినిధులు,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు,స్థానిక అధికారులు పాల్గొననున్నారు.

### - రెండవ విడత కూడా రెడీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంలో గ్రామాలలో మిగిలిన పేద ప్రజలకు కూడా రెండవ విడతలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనుంది.నియోజక వర్గానికి 2000 ఇళ్లను మంజూరు చేసి వాటిలో నేరుగా 1500 నిరుపేద కుటుంబాలకు అందచేయనుంది. గతంలో ప్రభుత్వం ద్వారా మంజూరై,అసంపూర్తి గా ఉన్న ఇళ్ల నిర్మాణాలకు, రూఫ్ స్లాబ్ లు వేయకుండా గోడలు నిర్మించుకొని నివసిస్తున్న లబ్ధిదారులకు నిర్మాణ ప్రాతిపదికన 500 ఇళ్లు ప్రభుత్వం కేటాయించనుంది.ప్రభుత్వ పరమైన ఆదేశాలు వచ్చిన తర్వాత రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఊపందుకోనున్నాయి.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వరదల నుంచి ఖమ్మం పట్టణాన్ని రక్షి ంచేందుకు రూ.690 కోట్లతో రక్షణ గోడల నిర్మాణం
- జూన్ నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు రెండు వైపులా పనులు పూర్తి చేయడమే లక్ష్యం
- రైతుల ప్రయోజనాల కోసం 14 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు
- మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, మే 31, ప్రభాతవార్త:** ఖమ్మం పట్టణాన్ని వరదల ముంపు న ు ం చి రక్షి ంచేందుకు చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.బైపాస్ రోడ్డు ఎఫ్.సి.ఐ. నుంచి వెంకటేశ్వర నగర్ బొక్కలగడ్డ వరకు నిర్మాణంలో ఉన్న మున్నేరు రిటైనింగ్ వాల్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా మున్నేరు వరదల కారణంగా పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఖమ్మం పట్టణాన్ని సురక్షి తంగా ఉంచాలనే లక్ష ్యంతో ప్రభుత్వం 690 కోట్ల వ్యయంతో మున్నేరు రక్షణ గోడల నిర్మాణానికి ఆమోదం తెలిపిందన్నారు.మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అధికారులు సమర్థవంతంగా పనిచేసి దాదాపు భూసేకరణ పూర్తి చేశారని తెలిపారు. మరో 240 మీటర్ల మేర భూ సేకరణ పెండింగ్లో ఉందని, దానిని కూడా త్వరితగతిన పూర్తి చేసి జూన్ నెల నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు కుడి, ఎడమ వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు అత్యధికంగా పేద ప్రజలు నివసించే ప్రాంతమని, జూలై, ఆగస్టు నెలల్లో వచ్చే వరదల సమయంలో మున్నేరు జలాలు పట్టణంలోకి ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.2027 మార్చి నాటికి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సంవత్సరంలో బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు రెండు వైపులా రక్షణ గోడల నిర్మాణం పూర్తయితే ప్రజలకు గణనీయమైన భద్రత కలుగుతుందని, ఆ పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు.అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ రాష్ట్రంలో ఇప్పటివరకు 14 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట కొనుగోలు చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో భారీ స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని చెప్పారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కొనుగోళ్లు కొనసాగిస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పశ్చిమ బెంగాల్ ఎన్నికలు, ఎండల తీవ్రత తదితర కారణాలతో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పంట కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. అవసరమైతే సరిహద్దు ప్రాంతాల్లోని గోదాములను కూడా వినియోగిస్తూ ప్రభుత్వం పంట సేకరణ కొనసాగిస్తోందన్నారు.క్వింటాలుకు వెయ్యి రూపాయలకు పైగా నష్టం వచ్చినప్పటికీ రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 65 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరిగిందని, దేశం మొత్తం కూడా 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరగలేదని ఈ అంశాలను గమనించుకోవాలని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కెప్టెన్ దొడ్డి భద్రయ్య సేవలు ఆదర్శప్రాయం

- మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 31:** అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్గా, పరిపాలన దక్షకుడిగా కెప్టెన్ దొడ్డి భద్రయ్య విద్యారంగంలో చేసిన సేవలు ఆదర్శప్రాయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య పదవీవిరమణ సన్మానోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యా సేవలో అంకితభావం, క్రమశిక్షణకు మారు పేరుగా కెప్టెన్ దొడ్డి భద్రయ్య నిలిచారని కొనియాడారు. వేలాది మంది విద్యార్థులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి మార్గదర్శకుడిగా నిలిచి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలందించాలని ఆకాంక్షించారు. విద్యారంగంలో 37 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ దొడ్డి భద్రయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమం పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.



అనంతరం పదవీ విరమణ సందర్భంగా దొడ్డి భద్రయ్యని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వాల్య, ఇల్లందు ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నప్ప, భద్రాచలం ప్రిన్సిపల్ జాన్ మిల్టన్, తెలంగాణ ఉద్యమకారులు, రిటైర్డ్ ప్రిన్సిపల్ సిద్ధులు, రిటైర్డ్ ఆర్జేడీ కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్య ప్రకాష్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం నాయకులు డాక్టర్ వి కామేశ్వరరావు, రిటైర్డ్ ఎంఈవో చింతల నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ లు వెంకట్, వెంకన్న, అధ్యాపకులు డాక్టర్ రమేష్ బాబు, వీణ, భాస్కర్ రావు, అశోక్ శివకుమార్, సాంబమూర్తి, నాగిరెడ్డి, బూర్గుల సతీష్, సోడే నవీన్, శేఖర్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, జిల్లా కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు దొబ్బల వెంకట వ్యయ్య, సామ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ లు మాధవరావు, రమేష్, ఉపసర్పంచ్ సురేష్, వార్డ్ సభ్యులు మానస, నరేష్, , అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** జూన్ 01 వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.